ప్రజాశక్తి
బుధవారం 1 మార్చి 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

టంగుటూరులో గుత్తా వెంకటసుబ్బయ్య కంపెనీ వద్ద ఉన్న అధికారుల వాహనాలు

పొగాకు వ్యాపారుల ఇళ్లలో

ఐటి సోదాలు

- ఒంగోలు, టంగుటూరులో తనిఖీలు
- విలేకరుల ఫోన్లను సైతం లాగేసుకున్న స్పెషల్ పార్టీ పోలీసులు

ప్రజాశక్తి-టంగుటూరు, ఒంగోలు క్రైం

జిల్లాలోని ఒంగోలు, టంగుటూరులో పొగాకు వ్యాపారుల ఇళ్లల్లో ఆదాయపన్ను శాఖ అధికారులు మంగళవారం సోదాలు చేశారు. ఏడాదిన్నర క్రితం టంగుటూరులో పొగాకు వ్యాపారి బెల్లం కోటయ్య, వారి కంపెనీలు, నివాసాలలో అధికారులు జరిపిన సోదాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మళ్లీ అదే పొగాకు వ్యాపారులకు చెందిన కంపెనీలు, నివాసాలపై మంగళవారం నిర్వహించిన దాడులు తీవ్ర కలకలం రేపాయి. ఐటీ అధికారులు బందాలుగా మారి మంగళవారం ఉదయం 7.30 గంటలకే టంగుటూరులోని గుత్తా వెంకటసుబ్బయ్య నివాసం, ఆయన కంపెనీతో పాటు మండలంలోని జమ్ములపాలెం గ్రామానికి చెందిన మరో పొగాకు వ్యాపారి రావూరి అయ్యవారయ్య నివాసం, ప్రభుత్వ కార్యాలయాల ఎదురుగా ఉన్న అయ్యవారయ్య కంపెనీలు, ఒంగోలులోని ప్రముఖ పొగాకు వ్యాపారి గుత్తా వాసుబాబు నివాసంలో తనిఖీలు చేపట్టారు. స్పెషల్ పార్టీ పోలీసులు వ్యాపారుల కంపెనీలు, నివాసాల ముందు ఉండే ప్రధాన గేట్లను ▶ 2లో

పాలకుల సేవలోనే పోలీస్..!

- మంత్రులు, ఎమ్మెల్యేల సిఫార్సులతోనే పోస్టింగులు
- నేతల ఇళ్ల వద్ద.. కాన్వాయ్‌ల వెంట పరుగులతోనే విధులు..
- శాంతిభద్రతలకు దొరకని సమయం.. నేరాల పట్ల ఉదాసీనత
- స్టేషన్లలో పాలకపక్ష నేతలకు తెలియకుండా ఏ కేసూ పెట్టలేని దైన్యం



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

డిఎస్పీ.. సిఐ.. ఎస్ఐ.. ఈ మూడు పోస్టులూ ఇప్పుడు పాలకపక్షంలోని కీలక ప్రజాప్రతినిధులకు తెలియకుండా నియామకాలు జరగవు. మంత్రి లేదా ఎమ్మెల్యేలకు తెలియకుండా నియమించే పరిస్థితి పోలీసు ఉన్నతాధికారులకు లేదంటే అతిశయోక్తి లేదు. నూటికి నూరుశాతం ఇది వాస్తవం. రాజకీయ సిఫార్సులతోనే పోస్టింగులు జరుగుతాయి. అధికారంలో తెలుగుదేశం ఉన్నా ఇదే జరిగింది. ఇప్పుడు వైసిపి హయాంలోనూ ఇదే జరుగుతోంది. దీంతో పాలకపక్షం ఆడించినట్లు పోలీసులు ఆడాల్సి వస్తోంది. లేదంటే బదిలీలు తప్పవు.

పాలకపక్షానికి వ్యతిరేకంగా పోలీసులు ఒక్క చర్య కూడా తీసుకునే పరిస్థితి లేదు. నేరాలపై దృష్టి తగ్గిపోయింది. పాలకపక్ష నేతల బందోబస్తు కీలకమైంది. వారికి గన్‌మెన్లు ఉన్నారు. వారి రక్షణ వాళ్లు చూసుకుంటారు. అయితే సిఐ స్థాయి నుంచి ఎస్ఐ స్థాయి అధికారులు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల ఇళ్ల వద్ద పహారా కాస్తుంటారు. ఆయన ఇంటి నుంచి బయలుదేరే సమయం నుంచి మళ్లీ రాత్రి ఇంటికి చేరేవరకూ వారి కాన్వాయ్‌లోనే పోలీసుల వాహనాలుంటాయి. మంత్రులకే ఈ తరహా సౌకర్యం ఉంది. ఇప్పుడు ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలుగా ఉన్న నేతలందరికీ ఎస్ఐలు తమ విధులు మరిచిపోయి వారి వెంటనే ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉంటున్నారు. ఎమ్మెల్యేల వాహనాలకు ముందు కుయ్ కుయ్ అనే శబ్దంతో ఎస్ఐలు తమ వాహనాలతో ఉంటున్నారు. ఇదేమని అడిగే పరిస్థితి లేదు. ఎమ్మెల్యేలకు ఎస్ఐలు కనిపించకపోయినా ఎందుకు రాలేదని అడుగుతున్నారు. దీంతో ఇప్పుడు పోలీసుశాఖలోని అధికారుల పనంతా ఎమ్మెల్యేల వద్దనే గడిచిపోతోంది. వారికి కనిపిస్తే చాలు. ఇంకే పని చేయకపోయినా పర్వాలేదు. ఫలితంగా పోలీసు వ్యవస్థ పూర్తిగా అచేతనమైపోయింది. స్టేషన్లలో ఎవరూ అందుబాటులో ఉండటం లేదు. అక్కడకు ఏదైనా సమస్యతో వెళ్లిన వారికి ఎస్ఐ వచ్చాక మాట్లాడతామని చెబుతున్నారు. ఆయన ఎమ్మెల్యే వెంట గడపగడపకూ బందోబస్తులోనో లేక పర్యటనలోనో ఉన్నారని చెబుతారు. ఎమ్మెల్యేలు ఇంటికి వచ్చాకే స్టేషన్లలో కాసేపు ఎస్ఐలు ఉంటున్నారు. ఒకటి, రెండు కోర్టుకు సంబంధించిన పత్రాలపై సంతకాలు పెట్టి ఇంటికి చేరి విశ్రాంతి తీసుకుంటున్నారు. నేరాలపై ఏ మాత్రం దృష్టి లేదు. కేసుల పురోగతి పట్టడం లేదు. ఫలితంగా నేరస్తులు రెచ్చిపోతున్నారు. జిల్లాలో అనేక తరహా నేరాలు పెరిగాయి. అక్రమ మద్యం యథేచ్ఛగా రవాణా జరుగుతోంది. గుట్కాల వ్యాపారం పెద్ద ఎత్తున సాగుతోంది. గంజాయి అమ్మకాలు దారుణంగా పెరిగాయి. ఇవన్నీ నిఘా లేకనే ▶ 2లో

తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దు

- ఉపాధి పనులకు వచ్చేలా ప్రోత్సహించండి
- అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వేసవిలో తాగునీటికి ఇబ్బంది రాకుండా చూడాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ప్రకాశం భవనం నుండి మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పరిశీలించి వాటిని పూర్తిస్థాయిలో నింపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆర్.డబ్ల్యు.ఎస్. ఏ.ఈ., ఎం.పి.డి.ఓ.లు ఈ విషయంలో సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ఉపాధి హామీ పనులకు వచ్చే విధంగా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. ఈ పనులకు అధిక సంఖ్యలో ప్రజలు రాకపోవడానికి ఉన్న కారణాలను తనకు నివేదిక పంపాలన్నారు. లక్ష్యాలను చేరుకోవడంలో వెనుకబడిన ఏ.పి.డి.లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్.ఎం.ఎం.ఎస్. యాప్ ద్వారా హాజరును నమోదు చేయాలన్నారు. ఈ విషయంపై నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డ్రైడే-ఫ్రైడే కార్యక్రమాన్ని ప్రతి మంగళ, శుక్ర వారాలలో తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో లార్వా ఉత్పత్తి కాకుండా ఆయిల్ బాల్స్ వేయాలని ఆయన చెప్పారు. డ్రైనేజీలను శుభ్రం చేసి బ్లీచింగ్, స్ప్రేలు చేయించాలన్నారు. 526 గ్రామ పంచాయతీలను చూడచక్కని పరిశుభ్ర గ్రామాలుగా ఎంపిక చేసి ప్రకటించామన్నారు. ఈ గ్రామాలను మండల ప్రత్యేక అధికారులు మరొకసారి పరిశీలించి ఏమైనా సమస్యలు ఉంటే గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ విషయంపై మార్చి నెల మొత్తం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. డిఆర్‌డిఏ పీడీ, మెప్మా పీడీతో సమన్వయం చేసుకుని గ్రామ పంచాయతీలలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు పంచాయతీ కార్యదర్శి ఫ్రైడే-డ్రై డే అవశ్యతకతపై శిక్షణ ఇవ్వాలన్నారు. 'జగనన్నకు చెబుదాం' స్పందనలో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు తప్పనిసరిగా తమ లాగిన్ ఓపెన్ చేసి చూడాలన్నారు. ఈ విషయంపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. విద్యుత్ బిల్లులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారానే చెల్లించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కార్డులకు సంబంధించిన ఈ.కె.వై.సి.ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సచివాలయాల సిబ్బంది ఉదయం, సాయంత్రం ఖచ్చితంగా బయోమెట్రిక్ హాజరు వేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణమస్తు దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. జగనన్న తోడు లబ్ధిదారులకు బ్యాంకుల నుంచి రుణాలు త్వరితగతిన ఇప్పించాలని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీ ఎం. అభిషక్త కిషోర్, మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతుమాధవన్, డి.ఈ.ఓ. పి.రమేష్, సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్ఈ మర్దన్‌అలీ, పంచాయతీరాజ్ ఎస్.ఈ. కొండయ్య, ఐ.సి.డి.ఎస్. పీడీ ధనలక్ష్మి, స్పందన సూపరింటెండెంట్ నాగజ్యోతి పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో

ఎన్నికలు నిర్వహించాలి

బాపట్ల కలెక్టర్ విజయకృష్ణన్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-చీరాల

శాసనమండలి గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.విజయకష్ణన్ అన్నారు. శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో చీరాలలోని శ్రీ నూనె రంగనాయకులు, పానకాలు పురపాలక ఉన్నత పాఠశాలలో ఎన్నికల ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్‌తో కలిసి ఎస్పీ వకుల్‌జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు పరిశీలించారు. శాసనమండలి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద దివ్యాంగుల కోసం ర్యాంప్‌లు విధిగా ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్లు, విద్యుత్, ఫ్యాన్ లు వంటి సౌకర్యాలు ముందస్తుగా ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటి సౌకర్యం ప్రతి కేంద్రం వద్ద కల్పించాలన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సలను కలెక్టర్ పరిశీలించారు. వాటి పనితీరు, ఎన్నికల రోజు వినియోగం, భద్రతపై ఆరా తీశారు. బ్యాలెట్ బాక్సలను పటిష్ట భద్రతల మధ్య స్ట్రాంగ్ రూమ్ లో ఉంచాలన్నారు. మునిసిపల్ ఉన్నత పాఠశాల పైఅంతస్తులోని రెండు గదులలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయాలని, తక్షణమే పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ కౌంటర్లు ఏర్పాటు చేసే ప్రాంతాలను ఆమె పరిశీలించారు. ఎన్నికల నిబంధనలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి అధికారులు పనిచేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో చీరాల, బాపట్ల ఆర్‌డిఓలు పి.సరోజిని, జి.రవీందర్, మండల తహశీల్దార్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ ఎసయ్య పాల్గొన్నారు.

పాలకుల సేవలోనే పోలీస్.!

(మొదటిపేజీ తరువాయి)

సాగుతున్నాయి. పోలీసు వ్యవస్థ పటిష్టంగా లేనందున యువత కూడా నేరాలవైపు చూస్తున్నారు. రౌడీయిజం పెరుగుతోంది. ఇటీవల ఒంగోలు నగరంతో పాటు అనేకచోట్ల జరుగుతున్న సంఘటనలే ఇందుకు తార్కాణంగా నిలుస్తున్నాయి. రాత్రి 9 దాటిందంటే తాగుబోతుల బెడద తీవ్రంగా ఉంది. మద్యం తాగుతూ మహిళలను వేధిస్తున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, దుకాణాలలో పనిచేసి ఇంటికి వచ్చే మహిళలపై ఆకతాయిల చేష్టలు పెరిగాయి. రాత్రి 10 దాటాక పట్టణాల్లో ఆటోలు ఎక్కాలన్నా మహిళలు భయపడుతున్నారు. నేరాల సంఖ్య తగ్గడం లేదు. సాంకేతికత పెరిగినా నేరస్తులను అదుపు చేయలేక పోతున్నారు. రౌడీ మూకలకు పాలకపక్షం అండగా ఉంటోంది. వీరంతా పాలకపక్ష నేతలకు అను చరులుగా ఉంటున్నారు. దీంతో పోలీసులు కూడా వీరిని ఏమీ చేయలేకపోతున్నారు. ఎవరైనా కేసుపెడితే వెంటనే నేరస్తుల నుంచి కూడా కౌంటర్ కేసులు పెట్టిస్తున్నారు. ఇదంతా పాలకపక్ష నేతల ఆదేశాలతో పోలీసులు అడుతున్న నాటకాలుగా కనిపిస్తున్నాయి. దీంతో రెండు గ్రూపులనూ కూర్చోబెట్టి రాజీలు చేసి పంపుతున్నారు. నేరం చేసిన వారిపై కేసులు పెట్టడం లేదు. మంగమూరు రోడ్డులో ఇటీవల జరిగిన రెండు, మూడు సంఘటనల్లో కేసుల్లేవు. రాజీలే జరిగాయి. పాలకపక్షం నేరస్తులకు అండగా ఉంది. బాధితులు కూడా పాలకపక్ష నేతలే.. ఏమీ చేయలేక పోలీసులు రెండు గ్రూపులకూ సర్దిచెప్పి పంపారు. జిల్లాలో అన్ని స్టేషన్లలోనూ ఇదే జరుగుతోంది. ఇక ప్రశ్నిస్తే కూడా కేసులు తప్పడం లేదు. సోషల్ మీడియాలో ఎవరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వారిపై మాత్రం అత్యుత్సాహంతో కేసులు పెడుతున్నారు. ఇదంతా పాలకపక్ష నేతల మెప్పు కోసమే. ఇక ప్రజాఉద్యమాలపైనా ఉక్కుపాదం తప్పడం లేదు. రైతుసంఘాల నేతలపైనా ఓ కఠిన చట్టం కింద కేసులు పెట్టారు. జర్నలిస్టులు బీబీసీపై దాడిని నిరసిస్తూ ఆందోళన చేసి కలెక్టర్‌కు అర్జీ ఇచ్చేందుకు కలెక్టరేట్‌లోకి వెళుతుంటే అడ్డుకున్నారు. ఇలాంటివి పోలీసులకు నేరాలుగా ఉన్నాయి. జనంపైనా, మహిళలపైనా దాడులు జరిగితే అవి నేరాలుగా కనిపించడం లేదు ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా ఉంటున్నారు. పాలకపక్షానికి వ్యతిరేకంగా ఏమైనా చేసేవారిని అణచివేసే వ్యవస్థగా మారిపోయింది. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే కార్యక్రమాలను కూడా అడుకుంటున్నారు. స్టేషనుకు వెళితే న్యాయం జరుగుతుందనే నమ్మకం కూడా రానురానూ సడలి పోతోంది. ఇప్పటికైనా ఈ వ్యవస్థలోని ఉన్నతాధి కారులు ప్రజలకు చేరువగా ఉండాలా? లేక పాలకపక్ష నేత లకు చేరువగా ఉండాలా? అనేది ఆలోచించాల్సిన అవసరం ఉంది.

ఐటి సోదాలు

(మొదటిపేజీ తరువాయి)

మూసివేసి లోపలకు ఇతరులెవరినీ అనుమతించకుండా గస్తీ పెట్టారు. వ్యాపారుల నివాసాలలో ఉన్న కుటుంబ సభ్యులు, పనిచేసే సిబ్బంది వద్దనున్న సెల్‌ఫోన్లను స్వాధీన పరుచుకున్నారు. నివాసాల బయట నుండి ఫోటోలు తీసుకునేందుకు ప్రయత్నించిన కొందరు విలేకర్ల ఫోన్లను సైతం లాగేసుకొని ఫొటోలను తొలగించారు. ఉదయం ప్రారంభమైన ఐటీ అధికారుల దాడులు సాయంత్రం 5 గంటల వరకు కొనసాగాయి. వ్యాపారులకు చెందిన విలువైన దస్త్రాలతో పాటు కొంత నగదును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. నివాసాలలో అధికారులకు లభ్యమైన విలువైన డాక్యుమెంట్లకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వివరాలు బయటకు పొక్కకుండా గోప్యంగా ఉంచారు.

పోస్టర్ ఆవిష్కరణ

తర్లుపాడు : మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారోద్యం ఫిబ్రవరి 20 నుంచి మార్చి 2 వరకూ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా తర్లుపాడులో తాడివారిపల్లి ఎస్ఐ ముక్కంటి మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారోద్య పోస్టర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్‌రజాక్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ నాగూర్‌మీరావలి, మండల ఉపాధ్యక్షుడు షేక్ యాసిన్, మండలకో అప్షన్ సభ్యులు షేక్ అక్బర్‌వలి, పాల్గొన్నారు.

టైలర్ల అభివృద్ధికి కృషి : బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి

టైలర్ల అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందిస్తామని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. బూచేపల్లి కల్యాణ మండపంలో టైలర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లివెంకాయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టైలర్స్ సంక్షేమం కోసం జగనన్న చేదోడు పథకం ద్వారా ఏడాదికి అరవైవేల మంది టైలర్స్ రూ.168 కోట్ల ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ బి. జవహర్, కౌన్సిలర్లు సోమా శేషాద్రి,గోపురపు చంద్ర, టైలర్సు పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** దర్జీల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని దర్జీల సంఘం మండల అధ్యక్షుడు ఎం.రాఘవయ్య తెలిపారు. స్థానిక గుజ్జుల యలమందారెడ్డి ట్రస్టు భవనంలో టైలర్స్ డే నిర్వహించారు. తొలుత కుట్టు మిషన్ సృష్టికర్త విలియం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేగిరెడ్డి కొండారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్జీల సంఘం కార్యదర్శి పి.చిన్న, ఉపాధ్యక్షులు సిహెచ్.కొండారెడ్డి, రమణయ్య, సలహాదారుడు ఎం.చెన్నారావు, సహాయ కార్యదర్శి సుబ్బయ్య, కోశాధికారి పి.యలమంద తదితరులు

టైలర్లను సన్మానిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

పాల్గొన్నారు. **దొనకొండ:** ప్రపంచ దర్జీల దినోత్సవాన్ని దొనకొండ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వైదన సాల్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ పితామహుడు విలియమ్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో దర్జీలు పసుపుల ప్రభాకర్, పసుపుల ప్రభాకర్, బొర్రయ్య, కర్నా హనుమయ్య, నున్నా బాలసుబ్బారావు, ఎజ్దానీ, శేఖర్, గురుమూర్తి పాల్గొన్నారు. **బేస్తవారిపేట :** దర్జిల సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరుతూ తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. టైలర్స్ డే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ కారయక్రమంలో ప్రేమానందం, టైలర్ల సంఘం అధ్యక్షుడు డి. ఖాశింపీరా, ఉపాధ్యక్షుడు ఎ. శ్రీనివాసులు, కార్యదర్శి జివిజ రమణ, ఖాశింవలి, మహిళా టైలర్స్ పాల్గొన్నారు. **దర్శి :** టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ కార్యాలయం నుంచి గడియార స్తంభం సెంటర్‌వరకు ర్యాలీ నిర్వహించారు. తొలుత జెండావిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు రూ. 25 వేలు, టిడిపి మాజీ ఇన్‌ఛార్జి పమిడి రమేష్ రూ. 20 వేలు, దర్శి నగరపంచాయితీ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య రూ. 5 వేలు, పాణ్యం వలి రూ. 5 వేలు, షేక్ మౌలాలి 50 కిలోల చికెన్ అందజేసినట్లు యూనియన్ గౌరవసలహాదారుడు గౌస్‌బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కత్తి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు మస్తాన్, రాష్ట్ర ఆర్గనైజర్ సుజాత, పట్టణ అధ్యక్షుడు ధరణికోట శ్రీను, ట్రెజరర్ మీరావలి, కన్వీనర్ మజ్నువలి, నాయకులు వెంకట్రావు, సుబ్బారావు, అల్లూరిరెడ్డి, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు .**నాగులుప్పలపాడు :** మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో టైలర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవాకార్యకర్త టి. సామ్యుల్, టైలర్స్ అక్బరు ,యిమ్మిశెట్టి శ్రీను, రామస్వామి, హనుమంతరావు, మీరావలి,రంగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖజానాకు మైనింగ్ మాఫియా గండి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రామాయపట్నం పోర్టు నిర్మాణానికి అడ్డగోలుగా చీమకుర్తి గ్రానైట్ వ్యర్థాలను తరలిస్తున్న మాఫియాకు అడ్డుకట్ట వేసి వెంటనే విచారణ జరిపి, రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రావలసిన ఆదాయాన్ని రాబట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో మంగళవారం నిర్వహించారు. పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక పైరవీల నడుమ అధికారాన్ని అడ్డుపెట్టుకొని రామాయపట్నం పోర్టు కాంట్రాక్టును దక్కించుకున్న అరబిందో ఫార్మా స్టిక్కర్స్ అధినేత, విజయసాయిరెడ్డి ముద్దుల అల్లుడు నిత్యానందరెడ్డి, కంపెనీ యాజమాన్యం చీమకుర్తి గ్రానైట్ వ్యర్థాలను తరలించేందుకు అనుమతులు తీసుకుందన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 80 లక్షల టన్నుల గ్రానైట్ వ్యర్థాలు రామాయపట్నం పోర్టు నిర్మాణానికి అవసరం కాక దానిలో కేవలం 12 లక్షల టన్నుల గ్రానైట్ వ్యర్థాలు తరలింపుకు అనుమతులు ఇచ్చిందన్నారు. రోజుకు 700 ట్రిప్పులతో కేవలం 15 రోజులకే 12 లక్షల టన్నుల గ్రానైట్ వ్యర్థాలను రామాయపట్నం తరలించే అవకాశం ఉందన్నారు. గత ఐదు నెలలుగా రోజుకు 700 ట్రిప్పులు చొప్పున చీమకుర్తి గ్రానైట్ వ్యర్థాలను రామాయపట్నం తరలిస్తున్నట్లు తెలిపారు. ట్రిప్పుకు 30 టన్నులు తరలింపుకు మాత్రమే అనుమతులు ఉండగా 50 నుంచి 60 టన్నులు వంతున గ్రానైట్ వ్యర్థాలను తరలించారన్నారు. అధిక లోడింగ్ కారణంగా ఈపాటికే రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయని, దుమ్ము ధూళి కారణంగా ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం.ఎల్. నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.వెంకట్రావు, ఆర్.రామకష్ణ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని మాగుంట సుబ్బరామిరెడ్డి నగర్‌లో తాగునీటి సమస్యను పరిష్కరిం చాలని వైసిపి కొండపి నియోజక వర్గఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబును కాలనీ వాసులు కోరారు. మాగుంటసుబ్బరామిరెడ్డి నగర్‌ను అశోక్‌బాబు మంగళవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా అక్కడి వచ్చిన గృహ సారధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలు అశోక్‌బాబును కలిసి తమ కాలనీలో తాగునీరు రావడంలేదని తెలిపారు సమస్యల త్వరలో పరిష్కారం చేస్తానని అశోక్‌బాబు మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్ రెడ్డి , వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, షేక్ సలీం బాష , తాండ్ర రామమూర్తి ,తన్నీరు రమణయ్య , షేక్ అబ్దుల్లా, సంజీవరావు, తన్నీరు సుబ్బారావు రాజు, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

గోడపై జిల్లా కలెక్టర్ ఆదేశాలు ..!

ప్రజాశక్తి -శింగరాయకొండ

బాపట్ల జిల్లాకు చెందిన అధికార పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ ఆ వార్డెన్ తన మనిషి అనీ ఆమె జోలికి వెళ్ళవద్దని అధికారులకు ఫోన్ చేసి చెప్పారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలను అధికారులు గోడకంటించి వచ్చిన ఘటన శింగరాయకొండలో మంగళవారం చోటు చేసుకుంది. ప్రభుత్వ ఎస్‌పి బాలికల హాస్టల్ వార్డెన్ జగదీశ్వరి మూలగుంటపాడు హాస్టల్లో విద్యార్థినిలకు భోజనం పెట్టకుండా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో విద్యార్థినులు ఆకలి వేస్తుంది అన్నం పెట్టండి అంటూ కళాశాల అధ్యాపకులకూ విన్నపించారు. ఈ విషయం గురించి తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు పెముల బాబూరావు రంగంలోకి దిగారు. విద్యార్థినులకు ఎందుకు భోజనం పెట్టకుండా ఇబ్బందులు పెడుతున్నారని నిలదీశారు. చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. దీంతో తహశీల్దారు ఉష, ఎంపిడదిఒ షేక్ జమీ ఉల్లా హాస్టల్లో సందర్శించి. అక్కడ ఉన్న విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. హాస్టలోని వసతులను పరిశీలించి నివేదిక తయారు చేశారు. విద్యార్థినులకు సరైన భోజనం, మరుగుదొడ్లు, స్నానపు గదులు లేక ఇబ్బందులు పడుతున్నట్లు జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేశారు. సోషల్ వెల్ఫేర్ ఇన్‌ఛార్జి డీడీ దానయ్య కూడా హాస్టల్‌ను సందర్శించి మండల స్థాయి అధికారుల సమావేశమయ్యారు. మండల స్థాయి అధికారుల నివేదికను పరిశీలించి కలెక్టర్ వార్డెన్ సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. మండల

ఆర్డర్ కాపీని గోడపై అంటిస్తున్న సోషల్ వెల్ఫేర్ డీడీ

కాంప్లెక్స్‌లో ఉన్న బీసీ బాలికల హాస్టల్ కు విద్యార్థినులను తాత్కాలికంగా తరలించి భోజనం ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాలు అందజేసేందుకు సోషల్ వెల్ఫేర్ డీడీ దానయ్య హాస్టల్ వద్దకు వెళ్లారు. వార్డెన్ కలెక్టర్ ఆదేశాలను సైతతం లెక్క చేయలేదు. బాపట్లలోని అధికార పార్టీ ఎమ్మెల్సీ ద్వారా స్థానిక అధికారులపై ఒత్తిడి తెచ్చారు. కలెక్టర్ ఆదేశాలను వార్డెన్ తీసుకోకుండా తిరస్కరించింది.దీంతో కలెక్టర్ ఆదేశాలను సోషల్ వెల్ఫేర్ డీడీ దానయ్య విద్యార్థినుల సమక్షంలో గోడ కట్టించి ఫొటో తీసుకొని చేతులు దులుపుకున్నాడు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని హాస్టల్ విద్యార్థినులకు వసతులు కల్పించి భోజనం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం:34/2019

ఇన్

ఓ.ఎస్.నెం:116/2016

బయ్యా ఆంజనేయులు ...డి.హెచ్.ఆర్

వర్సెస్

తాడి యల్లయ్య ...జె.డి.ఆర్.

టు,
తాడి యల్లయ్య, తండ్రి వెంకటయ్య,
అంబాపురం గ్రామం, కొనకనమిట్ల మండలం,
ప్రకాశం జిల్లా. అనువారికి,

పై నంబరు గల ఇ.పి.లో కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు కావాలని నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు తేదీ:03-03-2023 కు వాయిదా వేసి ఉన్నారు. కావున పై తేదీన ఉదయం 10:30 గంటలకు నీవు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో నీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియ పరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ : 03-03-2023 ఇట్లు

ఎస్.ఎం.బాషా,
డి.హెచ్.ఆర్ తరఫు అడ్వకేట్,
పొదిలి,ప్రకాశం జిల్లా.
సెల్ :9949435269.

పెట్రోలుకు బదులు డీజిల్

మొరాయించిన ద్విచక్ర వాహనం ● తలపట్టుకు కూర్చున్న బాధితుడు ● ఇష్టారాజ్యంగా నియమించుకున్న సిబ్బంది వల్లే నిర్వాకం

ప్రజాశక్తి-వేటపాలెం

ఆదిలోనే హంసపాదుగా మారింది వేటపాలెం ఆర్‌టిసి ఫిల్లింగ్ స్టేషన్ పరిస్థితి. ఆర్‌టిసి కార్పొరేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఆదాయం పెంచుకొనే మార్గం కోసం ఉన్నతాధికారులు పాటు పడుతున్నారు. చీరాల ఆర్‌టిసి డిపో మేనేజర్ పరిస్థితి మాత్రం ఒక అడుగు ముందుకు మూడడుగులు వెనక్కు అన్న చందంగా ఉంది. నైపుణ్యం లేని సిబ్బందిని నియమించుకొని వాహనాల వినియోగదారులకు చుక్కలు చూపెడుతున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్‌టిసి పెట్రోలు బంకులో ఆయిల్ కొట్టిద్దామని వెళ్లిన వినియోగదారుడుకి చుక్కలు చూపించారు. వివరాల్లోనికి వెళితే.. మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలోని స్థానిక ఆర్‌టిసి బస్టాండ్‌లో నూతనంగా ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. ఆర్‌టిసి పెట్రోలు బంక్‌లో పెట్రోలు నింపుకోవడానికి వేటపాలేనికి చెందిన వినియోగదారుడు పెట్రోలు రెండు లీటర్లు నింపమన్నాడు. సిబ్బంది రెండు లీటర్లు డీజిల్ నింపి ఎంచక్కా డబ్బులు తీసుకొని పంపించారు. అంతే

పెట్రోలుకు బదులు డీజిల్ నింపారని బాటిల్‌ను ఆర్‌టిసి ఫిల్లింగ్ స్టేషన్ ఇన్‌ఛార్జికి చూపుతున్న బాధితుడు

టివిఎస్-100 కొద్దిదూరం వెళ్లి ఆగిపోయింది. దీంతో ఆ వినియోగదారుడు అసహనానికి గురయ్యాడు. ఈ ఫిల్లింగ్ స్టేషన్‌ను నెల్లూరు జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె ఆదామ్ సాహెబ్ గత శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. జోన్ పరిధిలోని ఆర్‌టిసి డిపో మేనేజర్లు అందరూ హాజరయ్యారు. ఆర్‌టిసి సంస్థ ప్రజలకు చేస్తున్న సేవలను, పెంచుకొనే ఆదాయాన్ని వివరించారు. క్వాంటిటీ, క్వాలిటీ ఆయిల్ సరఫరా చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఆదరించాలని ఆదామ్ సాహెబ్ పిలుపు నిచ్చారు. ఇంతవరకూ బాగానే ఉన్నా చీరాల డిపో మేనేజర్ మాత్రం పొదుపు సూత్రాల్లో భాగంగా ఎలాంటి అనుభవం లేనివారిని సిబ్బందిగా నియమించారు. కనీస శిక్షణను సైతం ఇవ్వకుండా చెప్పినట్లు వినేవారినందరినీ నియమించుకున్నారు. ఫలితంగా పెట్రోలు కోసం వచ్చిన ఆ వినియోగదారుడి వాహనంలో డీజిల్ పోసి నింపారు. వినియోగదారుడు కొద్దిదూరం వెళ్లాక తన వాహనం ఆగిపోయింది. దీంతో ఆ ద్విచక్ర వాహనదారుడు తలపట్టుకొని కూర్చోవడంతో జరిగిన తప్పిదాన్ని గుర్తించి ద్విచక్ర వాహనాన్ని మెకానిక్ దగ్గర మరమ్మత్తు చేయించి ఈసారి పెట్రోలు నింపి పంపారు. ఇప్పటికైనా చీరాల డిపో మేనేజర్ నైపుణ్యం ఉన్న సిబ్బందిని నియమించుకోవాలని, లేదా నియమించుకున్నవారికి కనీస శిక్షణ ఇవ్వాలని, ప్రజల ఆదరణను చూరగొనాలని ప్రజలు కోరుతున్నారు.

పడిపోయిన స్కూల్ బస్సును లేపుతున్న గ్రామస్తులు

స్కూల్ బస్సు బోల్తా

విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి-పామూరు

స్కూల్ బస్సు రోడ్డు పక్క గుంతలోకి దూసుకెళ్లడంతో పలువురు విద్యార్థులకు గాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఎస్‌విఎస్ కాలేజీ బస్సు మంగళవారం విద్యార్థులను తీసుకుని వచ్చేందుకు పామూరులో బయలుదేరి వెళుతూ పడమట కట్టకిందపల్లి గ్రామం మలుపు వద్ద అదుపు తప్పి పడిపోయింది. ఆ బస్సులో నలుగురు విద్యార్థులు, డ్రైవర్ ఉండగా వారికి గాయాలు కావడంతో గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకపోవడంతో కాలేజీ యజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

భార్యను చంపిన భర్త?

ప్రజాశక్తి-బేస్తవారిపేట

మృతి చెందిన బుజ్జి

భార్యను భర్త చంపిన సంఘటన మండలంలోని పందిళ్లపల్లి ఎస్‌సి కాలనీలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. పందిళ్లపల్లి ఎస్‌సి కాలనీ చెందిన తోటకూరి బసరాజుకు చెట్టిచర్ల గ్రామానికి చెందిన బుజ్జి అనే మహిళతో వివాహం జరిగింది. అయితే గత కొంతకాలంగా అతనికి మతిస్థిమితం లేకపోవడంతో తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండేవని పోలీసులు తెలిపారు. గత రెండు రోజుల క్రితం గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లి పంచాయతీ పరిధిలోని అక్కలరెడ్డిపల్లి గ్రామంలో నివాసముంటున్న బసవరాజు పిన్నమ్మ ఇంటికి వెళ్లాడు. అక్కడ మాటా మాటా పెరిగి భార్యాభర్తలు ఇద్దరూ గొడవపడ్డారు. గొడవల్లో విచక్షణ రహితంగా భార్యపై దాడి చేయడంతో బుజ్జికి తలపై, ముఖంపై, ఒంటిపై గాయాలయ్యాయి. గొడవలో భార్య బుజ్జి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బసవరాజు రాత్రికి రాత్రే పందిళ్లపల్లిలోని తన నివాసానికి చేరుకున్నాడు. భార్య మృతి చెందిన విషయం తెలుసుకున్న ఇరుగు పొరుగువారు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. తలపై, ముఖంపై తీవ్ర గాయాలు ఉండడంతో గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. బేస్తవారిపేట ఎస్ఐ కె మాధవరావు సిబ్బందితో కాలనీకి వెళ్లి విచారణ చేపట్టారు. చనిపోయిన తోటకూరి బుజ్జి మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనలో భర్త బసరాజును అదుపులోకి తీసుకున్నారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. అందరూ 10 సంవత్సరాల లోపు వారు. తానే చంపినట్లు భర్త బసరాజు పోలీసు విచారణలో ఒప్పుకున్నట్లు సమాచారం.

విద్యుత్ షాక్‌తో బాలుడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మార్కాపురం

బాలుడికి చికిత్స చేస్తున్న వైద్యులు

విద్యుత్ ప్రమాదంలో ఆరో తరగతి విద్యార్థి పి సుధీర్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి పార్కు వద్ద ఈ ప్రమాదం మంగళవారం సాయంత్రం జరిగింది. వివరాల ప్రకారం.. రోజు మాదిరిగా పాఠశాల వదిలిన తరువాత ఇంట్లో పుస్తకాల బ్యాగు పెట్టి పార్కులో ఆట విడుపు కోసం వెళ్లాడు. తోటి మిత్రులతో కలిసి బంతి ఆట ఆడుతున్నారు. బంతి ఎగిరి పార్కు కంచెలో పడింది. బంతిని తీసుకునే ప్రయత్నంలో పార్కు ప్రహరీగోడ ఆనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు తగిలాయి. దీంతో బాలుడు ప్రమాదానికి గురయ్యాడు. మెడ, తల, ముఖ భాగంలో తీవ్రంగా కాలింది. మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి ఇల్లు కూడా అక్కడే ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి స్పందించారు. ప్రమాదానికి గురైన సుధీర్‌ను తన కారులో మార్కాపురంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాలుడి తండ్రికి రూ.10 వేల ఆర్థిక సాయం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి అందించారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు. మార్కాపురం సిఐ ఎం భీమానాయక్, పట్టణ ఎస్ఐ శశికుమార్‌లు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

పట్టుబడిన గంజాయి

80 కేజీల గంజాయి పట్టివేత

స్పందించని టంగుటూరు పోలీసులు

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక టోల్ ప్లాజా సమీపంలో భారీగా గంజాయి ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం పోలీసులకు పట్టుబడ్డ గంజాయి 80 కిలోలు ఉంటుందని తెలుస్తోంది. దీనిపై టంగుటూరు పోలీసులు మంగళవారం సాయంత్రం వరకూ ఎలాంటి సమాచారాన్ని బయటకు తెలపనివ్వలేదు. ఒంగోలు నుంచి కావలి వైపు రొయ్యల సరఫరా వాహనంలో అడుగు భాగాన గంజాయి ప్యాకెట్లు ఉంచి పైన రొయ్యలు సరఫరా చేస్తుండగా టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గుర్తించి పట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ గంజాయి కేసులో నిందితులు ఎవరనేది ఇంకా నిర్ధారణ కాలేదని, కేసు కూడా నమోదు చేయలేదని టంగుటూరు పోలీసులు చెప్పడం గమనార్హం. అయితే గత కొన్ని నెలలుగా జిల్లాలోకి అక్రమంగా టన్నుల కొద్దీ గంజాయి దిగుమతి అవుతున్నప్పటికీ పోలీసులు నిఘా పెంచకుండా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఈ కేసులో నిందితులను గుర్తించేందుకు ఇప్పటికే రెండు టీములను పంపి దర్యాప్తు చేస్తున్నట్లు చెబుతున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఆక్వా రైతుపై రొయ్యల వ్యాపారి దాడి

గాయపడిన లక్ష్మీనారాయణ రెడ్డి

ప్రజాశక్తి-బాపట్ల

రొయ్యల వ్యాపారి ఆక్వా రైతుకు ఇవ్వాల్సిన డబ్బులు అడిగినందుకు రొయ్యల వ్యాపారి తమపై దాడిచేసి గాయపరిచాడని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆక్వా రైతు వి సహదేవుడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం.. బాపట్ల పట్టణం పటేల్ నగర్ నాలుగో లైన్‌లో నివాసముంటున్న రొయ్యల వ్యాపారి చిలకలపూడి భావనారాయణ ఇంటికి రొయ్యల తాలూకు తమకు రావలసిన రూ.3 లక్షల 50 వేలు అడిగేందుకు సోమవారం రాత్రి నిజాంపట్నంకు చెందిన రొయ్యల రైతు వి సహదేవుడు, అతని స్నేహితుడు అక్కల లక్ష్మీనారాయణరెడ్డితో కలిసి భావన్నారాయణ ఇంటికి వెళ్లారు. తమ వద్ద తీసుకున్న రొయ్యల తాలూకు తనకు రావాల్సిన సొమ్మును అడిగారు. భావన్నారాయణ డబ్బులు ఇస్తానని కూర్చోబెట్టి ముత్తాయపాలెం నుంచి అతని మనుషుల్ని పిలిపించి ఇద్దరిపై దాడి చేయించారు. దాడిలో లక్ష్మీనారాయణరెడ్డి తలకు బలమైన గాయాలయ్యాయి. గాయపడిన తమ స్నేహితుడిని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స చేయించినట్లు తెలిపారు. రొయ్యల వ్యాపారి నుంచి తమకు రావలసిన సొమ్మును ఇప్పించి అతని బారి నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఆక్వా రైతు సహదేవుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు బోల్తా.. సెబ్ సిఐకి గాయాలు

ప్రజాశక్తి-కనిగిరి

కారు అదుపుతప్పి బోల్తా కొట్టటంతో కనిగిరి సెబ్ సిఐ జలీల్‌ఖాన్‌కు గాయాలైన సంఘటన మంగళవారం కనిగిరి మండలం లింగారెడ్డిపల్లి సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. పామూరువైపు నుంచి కనిగిరివైపు కారులో సెబ్ సిఐ జలీల్‌ఖాన్ వస్తుండగా కారు అదుపు తప్పి రోడ్డు పక్కకు బోల్తా కొట్టింది. దీంతో సెబ్ సిఐ జలీల్ ఖాన్ కు గాయాలయ్యాయి. స్థానికులు సిఐని కనిగిరిలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నాడు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని ప్రమాదానికి గల కారణాలను విచారిస్తున్నారు.

విద్యార్థికి పాము కాటు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు

శింగరాయకొండ రైల్వే స్టేషన్‌లో ఓ విద్యార్థిని పాము కరిచిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఉలవపాడు మండలం మన్నేటికోటకు చెందిన ఐదో తరగతి విద్యార్థి రాఘవ తల్లిదండ్రులతో కలిసి హైదరాబాద్‌కు రైలు ఎక్కేందుకు సింగరాయకొండ రైల్వేస్టేషన్‌కి చేరుకున్నాడు. తండ్రితో కలిసి రైల్వే స్టేషన్ బయట మూత్ర విసర్జన చేసుకునే సమయంలో విద్యార్థి రాఘవను పాము కాటు వేసింది. పెద్దగా అరవడంతో అక్కడ ఉన్న ఆటో డ్రైవర్లు హుటాహుటిన స్థానిక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఆ విద్యార్థి జీన్స్ ప్యాంట్ వేసుకొని ఉండటం వల్ల రెండు గాట్లు మాత్రమే ఉన్నాయని, పెద్దగా ప్రమాదం లేదని, 24 గంటల తర్వాత చెబుతామని వైద్యులు పేర్కొన్నారు. కరిచిన వెంటనే సకాలంలో జాగ్రత్తలు తీసుకొని ఆసుపత్రికి రావడం వల్ల ప్రమాదం తప్పిందని అన్నారు.

వరిగడ్డి వామి దగ్ధం

ప్రజాశక్తి-కొండపి

వరిగడ్డి వామి దగ్ధం అయిన సంఘటన కొండపి మండలం పెట్లూరు గ్రామంలో చోటు చేసుకుంది. అగ్నిమాపక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పెట్లూరు గ్రామానికి చెందిన కవట్ల కోటయ్య, నరసయ్య అనే రైతులు తమ పొలంలో పండించిన వరి పంటను కుప్పలు నూర్చిన తరువాత ఇంటి దగ్గర 3 ట్రాక్టర్ల వరిగడ్డిని వామి వేశారు. మంగళవారం నాడు గుర్తు తెలియని వ్యక్తులు వెళుతున్న సందర్భంగా అజాగ్రత్తతో తగలబడడం జరిగిందన్నారు. వెంటనే గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పడం జరిగింది. 3 ట్రాక్టర్లు వరిగడ్డి విలువ రూ.60 వేలు ఉంటుందని, అందులో అగ్నిప్రమాదంలో రూ.40 వేల విలువ గల వరిగడ్డిని కోల్పోవడం జరిగిందని, రూ.20 వేలకు సంబంధించిన వరిగడ్డిని కాపాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

14 అంశాలను ఆమోదించిన కౌన్సిల్

ప్రజాశక్తి-రేపల్లె

సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ కట్టా మంగ

రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలోనే పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ అజెండాలోని పొందుపరిచిన 14 అంశాలను ఏకగ్రీవంగా కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. మంగళవారం జరిగిన మున్సిపల్ సమావేశానికి చైర్మన్ కట్ట మంగ అధ్యక్షత వహించారు. సమావేశంలో 14వ వార్డు టిడిపి కౌన్సిలర్ అన్నే రామకృష్ణ మాట్లాడుతూ డ్రైన్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పేర్కొన్నారు. దీనివల్ల మురుగు నీరు ఎక్కడికక్కడ ఆగిపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. దోమల నియంత్రణకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కమిషనర్ విజయ సారథి సమాధానమిస్తూ వార్డుల వారీగా దోమల నిర్మూలన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే డ్రైన్ల పూడికతీత పనులు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ కట్టా మంగా, వైస్ చైర్ పర్సన్స్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, విశ్వనాథగుప్తా మున్సిపల్ కమిషనర్ విజయసారథి, ఏఈ శ్రీకాంత్, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర కుమార్, కౌన్సిల్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య

సజావుగా పరిపాలన: ఎంపిపి

ప్రజాశక్తి-నగరం

ఈ నాలుగేళ్ల పాటు పరిపాలనను సజావుగా సాగించినట్లు ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు సహాయ సహకారాలతో మండలంలో ప్రతి పేదవాడికి ఏ పని అడిగినా తమవంతు బాధ్యతగా చేస్తున్నామని చెప్పారు. ప్రతిపక్షాలు ముందుగానే తమపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని, మండలంలోని ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయ పరుచుకుని బురదజల్లే ప్రయత్నం తిప్పి కొట్టాలని అన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజలందరూ మెచ్చుకునే విధంగా వాలంటీర్ వ్యవస్థ గ్రామ సచివాలయ వ్యవస్థ నెలకొల్పి ప్రజలకు పరిపాలన సౌలభ్యం అందుబాటులోకి తెచ్చారన్నారు. మాండూస్ తుపాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారంగా మండలంలోని 5,516 మంది రైతులకు రూ.3 కోట్ల 63 లక్షల 34వేల 954లను ఈరోజు రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు ఎం శ్రీనివాసరావు, జెడ్పిటిసి సభ్యురాలు మాన్యం నాగమణి, ఎంపీడీవో రాధా రమణ, వ్యవసాయ అధికారి రమేష్ బాబు మరియు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె మండలం బేతపూడి చాత్రాగడ్డ రాజు కాలువ గ్రామాల్లోని వార్డ్ సభ్యుల మృతి, రాజీనామా కారణంగా ఏర్పడిన ఖాళీ స్థానాల్లో ఎన్నికలు జరిపేందుకు ఆయా గ్రామ పంచాయతీలు కమ్యూనిటీ హాల్స్ వద్ద ఓటర్ల జాబితా ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో కేవస్ మల్లికార్జునరావు తెలిపారు. తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో బేతపూడి 7వ వార్డు అభ్యర్థి ఏ సాయి సుధ రాజీనామా చేయటంతో అవార్డు స్థానానికి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా ఓటర్లు జాబితాను ఓటర్లకు అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. చాత్రగడ్డ పంచాయతీలోని, 3,8 వార్డుల అభ్యర్థులు మృతి చెందటంతోను, రాజు కాలవ పంచాయతీలోని ఐదవ వార్డు అభ్యర్థి మృతి చెందడంతో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు ఓటర్ల జాబితాను ఆయా గ్రామపంచాయతీల్లోని సచివాలయాల్లో కమ్యూనిటీ హాల్స్ వద్ద ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు.

ఉద్యమ అభ్యర్థుల గెలుపు అవశ్యం

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రజాసంఘాల ప్రచారం

ప్రజాశక్తి-అద్దంకి

ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాల శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో పిడిఎఫ్ అభ్యర్థుల తరపున ప్రచారం చురుకుగా సాగుతోంది. అద్దంకి మండలంలో మొత్తం మూడు పోలింగ్ స్టేషన్లో పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 3,500 పైబడి ఉండగా వారిని కలిసి ప్రచారం సాగించే క్రమంలో పిడిఎఫ్ అభ్యర్థులను బలపరుస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలతో బాటు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల కార్యకర్తలు ఇల్లిల్లూ తిరిగి ఓటును అభ్యర్థిస్తున్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, మేధావులు కూడా వారికి మద్దతు పలుకుతున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కోసం పిడిఎఫ్ తరపున మీగడ వెంకటేశ్వరరెడ్డి పోటీ చేస్తుండగా ఉపాధ్యాయ నియోజకవర్గ నుంచి యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు పొక్కిరెడ్డి బాబురెడ్డి పోటీ చేస్తున్నారు. వీరిద్దరి విజయాన్ని కాంక్షిస్తూ ఆయా సంఘాల నాయకులు

ప్రముఖ వైద్యులు యలగాల హనుమంతరావుకు నాయకులు ప్రచార కరపత్రాలను అందిస్తున్న నాయకులు

కార్యకర్తలు ఇప్పటికే మొదటి విడత ప్రచారం పూర్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల గొంతుకను వినిపించే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించటమే మంచిదనే చర్చను ఓటర్లయిన విద్యావంతులు ముందుకు తీసుకొస్తున్నారు. మొత్తం మండలాన్ని, అద్దంకి పట్టణాన్ని విభిన్న ప్రాంతాలుగా విభజించుకుని ప్రతి ఓటును కలిసి మద్దతును కూడగట్టడంలో పిడిఎఫ్ అభ్యర్థులను బలపరిచే ప్రజా సంఘాలు ముందున్నాయనే చర్చ అద్దంకి టౌన్‌లో విభిన్న రాజకీయ పార్టీలు, సంస్థల నుంచి వినిపిస్తోంది. 2007 నుంచి వరుసగా మూడుసార్లు పిడిఎఫ్ అభ్యర్థులు విజయం సాధించడంతో మార్చి 13న జరిగే ఎన్నికల ద్వారా నాలుగోసారి కూడా పిడిఎఫ్ గెలుస్తుందనే బలమైన విశ్వాసం ఉందని ప్రముఖ వైద్యులు డాక్టర్ వై హనుమంతరావు, మాజీ ఆర్‌జెడి దేవపాలన అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను కాపాడాలన్నా, ప్రభుత్వ నియంతృత్వాన్ని ప్రశ్నించాలన్నా పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవడం అవశ్యమని, అది విద్యావంతుల బాధ్యత అని అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, మేధావులు బలపరిచిన మీగడ వెంకటేశ్వరరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న కమిషనర్ భాను ప్రతాప్

గృహ నిర్మాణాలపై శ్రద్ధ చూపని సిబ్బందిపై చర్యలు

బాపట్ల మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్లలో జగనన్న కాలనీ లో ప్రభుత్వం అందించిన జగనన్న కాలనీలో గహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో విఆర్‌వో, ఆర్‌పిల సమీక్ష సమావేశం నిర్వహించారు. వార్డు సచివాలయాల వారీగా గృహ నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. పట్టణ పేదరిక నిర్మూలన శాఖ మెప్మా స్వయం సహాయక సంఘాల ద్వారా లబ్ధిదారులకు రుణాలు అందజేసి త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గృహ నిర్మాణాలపై శ్రద్ధ కనబరచని వార్డు సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో హౌసింగ్ డిఈ శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'సంక్షేమం' స్థాపనే జగనన్న లక్ష్యం

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేత
రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు

ప్రజాశక్తి-రేపల్లె

సంక్షేమ ఆంధ్రప్రదేశ్ దిశగా ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రంలో ప్రజల నుంచి నీరాజనాలు అందుతున్నాయని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. మండలంలోని బేతపూడి పంచాయతీ ఉయ్యూరువారిపాలెం, తురక పాలెం గ్రామంలో సోమవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా పారదర్శకంగా వాటిని అమలు చేస్తున్న తీరును పక్క రాష్ట్రాల పాలకులకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. గతంలో కనీవినీ ఎరుగని విధంగా ప్రతి పేదవాడి సొంతింటి కల సాకారం చేసేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా నివేశన స్థలాలను అందించి గృహ నిర్మాణాలకు పూనుకున్నారన్నారు. పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల ముంగిటకు చేర్చుతున్నారన్నారు. ప్రతిపక్షాల నాయకులు సైతం ప్రభుత్వ పథకాలను పొంది ప్రభుత్వ పాలనను ప్రశంసిస్తుంటే ఆనందంగా ఉందన్నారు. నేడు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్

సమస్యలు తెలుసుకుంటున్న మోపిదేవి

రెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, ప్రజాప్రతినిధులే స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకుని సత్వరమే పరిష్కరిస్తున్నారని చెప్పారు. సమస్యలు తెలుసుకునేందుకు వెళ్తుంటే ప్రతి లబ్ధిదారుడు తాము పొందిన లబ్ధి వివరాలను తెలియజేస్తూ మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి కొనసాగాలని కోరుకోవటం వైసీపీపై ప్రజల్లో ఏర్పడిన నమ్మకానికి నిదర్శనమని అన్నారు. బేతపూడి పంచాయతీ పరిధిలోని లబ్ధిదారులకు రూ.5.60 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొర్రా శ్రీనివాసరావు, సర్పంచ్ ఆలూరి పద్మ, ఎంపీటీసీ జయమ్మ, కోఆప్షన్ సభ్యుడు ఫరీద్, కార్పొరేషన్ల డైరెక్టర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

- నకిలీ విత్తనాలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తా
- ఎఒ సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-పంగులూరు

మొక్కజొన్న నకిలీ విత్తనాల విషయం గురించి నివేదిక తయారు చేసి, ఉన్నతాధికారులకు పంపిస్తానని మండల వ్యవసాయ శాఖ అధికారి కే సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని కొండమంజులూరు గ్రామానికి చెందిన బత్తుల ఆంజనేయులు, కొలకలూరి ఏసోబు కు చెందిన మొక్కజొన్న పొలాలను మంగళవారం మధ్యాహ్నం, మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి పరిశీలించారు. నకిలీ విత్తనాలు కారణంగా మొక్కజొన్న పైరు, ఎదుగు బొదుగు లేకుండా, పైరు పసుపు రంగులోకి మారి, ఆకులు ముడతకొస్తున్నాయని, రైతులు నష్టపోతున్నారని, పత్రికల్లో వచ్చిన వార్తకు స్పందించిన మండల వ్యవసాయ అధికారితో పాటు మరికొందరు అధికారులు మంగళవారం ఆ పైర్లను పరిశీలించేందుకు వచ్చారు. రైతు సంఘం నాయకులు, రైతులతో కలిసి ఆయన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 నుంచి, 50 రోజులలోపు వయసు ఉన్న మొక్కజొన్న కంకి దశకు రావాలని, కనీసం ఐదు అడుగుల ఎత్తు పైరు ఉంటే,

కొండమంజులూరు గ్రామంలో మొక్కజొన్న పైరును పరిశీలిస్తున్న, మండల వ్యవసాయ అధికారి, రైతులు

దిగుబడి 25 నుంచి 30 క్వింటాళ్ల వరకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. కానీ బత్తుల ఆంజనేయులు, కొలకలూరు ఏసోబు భూముల్లో ఉన్న మొక్కజొన్న పైరు భారతి 756 రకం, 2–3 అడుగులు ఎత్తు మధ్యలోనే ఉందని చెప్పారు. దాసరి వెన్ను కూడా వచ్చిందని అన్నారు. ఈ విధంగా రావడం వల్ల కండె బలహీనంగా ఉండి, దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందని సుబ్బారెడ్డి తెలిపారు. పైరు ఈ విధంగా ఉండటానికి కారణాలు తెలుసుకునేందుకు పై అధికారులకు నివేదిక పంపుతానని అన్నారు. నివేదిక ఆధారంగా శాస్త్రవేత్తలు పొలాన్ని పరిశీలించి, విత్తనంలో ఏదైనా జన్యుపరమైన తేడా ఉందని గమనించి, ఆ విధమైన రిపోర్టు ఇస్తే రైతులకు వచ్చిన నష్టంపై కంపెనీ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి తల్లపనేని రామారావు మాట్లాడుతూ, విత్తన కంపెనీలు తయారు చేసే నకిలీ విత్తనాలు కారణంగా, రైతులు ప్రతిఏటా నష్టపోతున్నారని, మొక్కజొన్నలోనే కాకుండా మిర్చి, బెండ మొదలైన పంటల్లో కూడా నకిలీల బెడద ఉందని, ప్రభుత్వం విత్తన కంపెనీలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు కంపెనీలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి, బాధ్యులు గుడిపాటి మల్లారెడ్డి, రైతులు బత్తుల ఆంజనేయులు, కొలకలూరి ఏసోబు, సరిమల్ల సుబ్బయ్య, బైటమంజులూరు వ్యవసాయ అసిస్టెంట్ గురజాల పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురాం

ప్రజాశక్తి-త్రిపురాంతకం

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురాం కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని మండల పరిధిలోని త్రిపురాంతకం, కంకణాలపల్లి, మిరియంపల్లి, ముడివేముల, ఉమ్మడివరం, మేడపి , అన్న సముద్రం గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ తూర్పు రాయలసీమ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల్లో పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థిగా మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పొక్కిరెడ్డి బాబురెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడం లేదని విమర్శించారు. తద్వారా నిరుద్యోగం పెరిగి ప్రతి కుటుంబం ఆర్థిక సమస్యల్లో చిక్కుకుంటుందని తెలిపారు. ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి విద్యావంతులను శాసన మండలికి ఎన్నుకునే అవకాశం విద్యావంతులకు వచ్చిందని తెలిపారు. విద్యావంతుల పక్షాన పిడిఎఫ్ బలపర్చిన మీగడ వెంకటేశ్వరరెడ్డి, పి. బాబురెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టెముక్కల రాజారామయ్య, ఎనిబెర పిచ్చయ్య, జ్యోతి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చీపుర్లు లేకుండా రోడ్లెలా చిమ్ముతారు..?

శానిటేషన్ అధికారులను ప్రశ్నించిన మేయర్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కార్మికులతో మాట్లాడుతున్న మేయర్

ఏ డివిజన్‌కు వెళ్లినా రోడ్లు చిమ్మడానికి చీపుర్లు లేవు..చెత్త ఎత్తడానికి డబ్బాలు లేవని కార్మికులు చెబుతున్నారు. చీపుర్లు లేకుండా కార్మికులు రోడ్లెలా చిమ్ముతారు...? అని నగర మేయర్ గంగాడ సుజాత కార్పొరేషన్ పారిశుధ్య విభాగం అధికారులను నిలదీశారు. మూడో పారిశుధ్య డివిజన్ మస్టర్ కేంద్రాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. కార్మికుల హాజరు విధానాన్ని పర్యవేక్షించారు. కార్మికులంతా విధుల్లోకి వస్తున్నారా..? లేదా...? రోజుకు ఎంత మంది గైర్హాజరు అవు తున్నారు..?అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని మేయర్ అడిగారు. చెత్త ఎత్తడానికి డబ్బాలు ఇవ్వడం లేదని, చిమ్మేందుకు అవసరమైన చీపుర్లు అందుబాటులో ఉండటం లేదని కార్మికులు మేయర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మేయర్ అక్కడే ఉన్న శానిటరీ సూపర్ వైజర్ ఎన్. పిచ్చయ్యను ప్రశ్నించారు. కనీసం చీపుర్లు కూడా లేకుండా కార్మికులెలా పని చేయాలని నిలదీశారు. వెంటనే అన్నీ డివిజన్‌లలో రోడ్లు చిమ్ముకునేందుకు చీపుర్లు, చెత్త ఎత్తుకు నేందుకు డబ్బాలు సమకూర్చాలని ఆదేశించారు.

సుధీర్‌కు డాక్టరేట్ అందజేస్తున్న మద్దిశెట్టి శ్రీధర్

'పేస్' అధ్యాపకుడికి డాక్టరేట్

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకుడు సుధీర్ చెన్నై సవితా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నట్లు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. మెకానికల్ విభాగం అధ్యాపకుడు సుధీర్ చక్రవర్తికి కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మంగళవారం డాక్టరేట్ సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ పేస్ ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం అధ్యాపకుడు సుధీర్ 'క్యారెక్టర్జెషన్ ఆఫ్ న్యాచురల్ సెల్యులోజిక్ ఫైబర్' అనే అంశాన్ని కళాశాల ప్రొఫెసర్ ఎస్. మధు పర్యవేక్షణలో డాక్టరేట్‌ను అందుకున్నట్లు తెలిపారు. ఈ పరిశోధనలో సీసస్ విజిటీనియా మొక్క కాండం నుంచి సేకరించిన ఫైబర్ నమూనాలపై రసాయన కూర్పు విశ్లేషణ నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరిశోధనలో ఫైబర్ హెమీ సెల్యులోజ్ తక్కువ పరిణామంలో ఉన్నట్లు ఫలితాలు వెలవడినట్లు తెలిపారు. అదే విధంగా దీనిపై యాంత్రిక లక్షణాలను పరీక్షించగా దఢత్వం, టెన్ జైర్ బ్రెకింగ్ పాయింట్స్ అధికంగా ఉన్నట్లు పరిశోధనలో వెల్లడైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ శ్రీధర్, ప్రిన్సిపల్ జివికె. మూర్తి, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ జి.కోటిరెడ్డి, పాలిటెక్నిక్ విభాగాధిపతి జి.కొండయ్య, ఎఒ రమణబాబు, స్టూడెంట్స్ డీన్ వీరాంజనేయులు, కళాశాల అధ్యాపక సిబ్బంది తదితరులు అవార్డు గ్రహీత సుధీర్ చక్రవర్తికి అభినందనలు తెలిపారు.

వాలంటీర్లకు నోటీసులు ఇవ్వాలి : కమిషనర్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

తమ డివిజన్ పరిధిలో ప్రభుత్వం చేపట్టిన వివిధ సర్వేలకు సహకరించని వాలంటీర్లను ఎందుకు విధుల నుంచి తొలగించ కూడదో లిఖిత పూర్వ కంగా తెలియ జేయాలని సర్వేలకు సహక రించని వాలం టీర్లందరికి వెంటనే నోటీసులు జారీ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు కార్పొరేషన్ సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని 50వ డివిజన్ వెంకటేశ్వరకాలనీ సచివాలయాన్ని మంగళవారం సందర్శించారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేలలో ఆడివిజన్ వెనుకంజలో ఉందని ఈ సందర్భంగా కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షా పథకంలో చేపట్టిన రీ సర్వేలో కూడా వెనుకంజలో ఉండటంలో సచివాలయ ప్లానింగ్ సెక్రటరీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటిపన్నులు, నీటి పన్నుల వసూళ్లు, యూజర్ ఛార్జిలు వసూలు గురించి సిబ్బందితో సమీక్షించారు. కమిషనర్ వెంట 50వ డివిజన్ కార్పొరేటర్ అంబటి ప్రసాదరావు, ఎసిపి వెంకటేశ్వర్లు, డిఇఇ గణపతి, శానిటరీ సూపర్ వైజర్ ఎన్. పిచ్చయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మిరియం శ్రీను, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనాధ్, మిరియాల శ్రీను పాల్గొన్నారు.

మద్యం దుకాణం తరలించాలని వినతి

ప్రజాశక్తి-చీమకుర్తి

కమిషనర్‌కు కౌన్సిలర్ల వినతి

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం 12 అంశాలు ఆమోదించింది. మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎస్‌కె. ఫజులుల్లా మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,త్వరలోనే వాటిని వినియోగంలోకి తెచ్చే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు బి.వెంకటరెడ్డి,ఎన్. మాణిక్యం,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మద్యం దుకాణం తరలించాలని వినతి

స్థానిక పి. నాయుడుపాలెం రోడ్డులోని మద్యం దుకాణం వల్ల ప్రజలు, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురతున్నారని, దాన్ని తొలగించాలని కౌన్సిలర్ భీమన వెంకటరావు ఆధ్వర్యంలో వైస్ చైర్మన్లు,కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ ఎస్‌కె. ఫజులుల్లాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఫజులుల్లా మాట్లాడుతూ వైన్‌షాపు తరలింపు తమ పరిధిలో లేదని, ప్రొహిబిషన్ శాఖ పరిధిలో ఉందని తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ చల్లాఅంకులు, వైస్ చైర్మన్లు బి వెంకటరెడ్డి, మాణిక్యం, కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి, ప్రమీల, ఎస్‌కె. రజియా, మేకల సులోచన, జి.రాజ్యలక్ష్మి, బాబూరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.యస్థాని, ఎస్. ఏడుకొండలు, శేషాద్రి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్

ఆక్రమణలు తొలగిస్తాం : కమిషనర్

ప్రజాశక్తి-దర్శి

దర్శిపట్టణంలోని అన్ని రోడ్లల్లో అక్రమ కట్టడాలను తొలగిస్తామని నగర పంచాయతీ కమిషనర్ వై. మహేష్ తెలిపారు. దర్శి నగరపంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపంచాయతీలో పలు సమస్యలపై 53 అంశాలకు సంబంధించిన విషయాలు గురించి చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ గర్నెపూడి స్టీవెన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఇంటిపన్నులు వసూలు చేయాలి

డిపిఓ నారాయణరెడ్డి

దొనకొండ : మండల పరిధిలోని చందవరం పంచాయతీలో సిబ్బంది చేపట్టిన ఇంటి పన్ను వసూలు ప్రత్యేక కార్యక్రమంలో డిపిఓ నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాల్లాడుతూ గ్రామాల్లో పంచాయతీ నిర్వహణకు ఇంటి పన్నులే ప్రధాన ఆదాయ ఒనరని తెలిపారు. అనంతరం వీధుల్లో మొక్కలు నాటారు. డంపింగ్ యార్డును పరిశీలించి అక్కడి పారిశుధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. పారిశుధ్య కార్మికులను శాలువలతో ఘనంగా సన్మానించారు.అనంతరం జడ్‌పి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచి చూశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వజ్రగిరి రాణి, ఎంపిడిఓ వి.వసంతరావు నాయక్, ఇఓఆర్‌డి ఎస్.డేవిడ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'నల్లూరి'లో మహిళలకు ప్రత్యేక ప్యాకేజీలు

హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మూర్తి

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వైద్యులు

ఒంగోలులోని నల్లూరి నర్సింగ్‌హోమ్‌లో మార్చి ఎనిమిదిన ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కోసం ప్రత్యేకంగా ప్యాకేజీలు నిర్వహిస్తున్నట్లు నల్లూరి నర్సింగ్‌హోమ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సాతులూరి నరసింహమూర్తి తెలిపారు. హాస్పిటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి ఒకటి నుంచి 31 వరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న మహిళలకు ఉచిత ఓపి, నిర్ణీత పరీక్షలపై 50 శాతం డిస్కౌంట్ ఇస్తామన్నారు. సింగిల్ రూమ్ సదుపాయంతో రూ.15 వేలకే నార్మల్ డెలివరీ, రూ.25 వేలకే సిజేరియన్ ప్యాకేజీ ఇస్తున్నట్లు తెలియజేశారు. డెలివరీ చేయించుకున్న వారికి రూ.1500 విలువైన బేబీ కేర్ కిట్ ఉచితంగా ఇస్తామన్నారు. ప్రముఖ డయాబెటాలజిస్ట్ డాక్టర్ బేరి ఆంజనేయులురెడ్డి ఆధ్వర్యంలో మార్చి ఒకటి నుండి రూ.2,100 విలువైన డయాబెటిక్ పరీక్షల ప్యాకేజ్‌ను రూ.499కే చేస్తామని తెలియజేశారు. నల్లూరి నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ఎండీ, ప్రముఖ లాప్రోస్కోపిక్ సర్జన్ నల్లూరి నితిన్ మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఎన్ఎబిహెచ్ గుర్తింపు పొందిన మొట్టమొదటి హాస్పిటల్ నల్లూరి నర్సింగ్ హోమ్ అని, అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నర్సింగ్ ఎక్స్లెన్స్ అవార్డు పొందిన మొట్టమొదటి హాస్పిటల్ నల్లూరి నర్సింగ్ హోమ్ అని తెలియజేశారు. ప్రముఖ సీనియర్ ప్రసూతి మరియు స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ నల్లూరి అరుణరావు మాట్లాడుతూ గత 43 సంవత్సరాలుగా ప్రసూతి విభాగంలో ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్యాకేజీలకు సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఇఓ నల్లూరి నీరజ్, ప్రముఖ సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ బేరి ఆంజనేయులురెడ్డి, ప్రముఖ కంటి వ్యాధుల శాస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ బాలు సుమన్, డాక్టర్ నల్లూరి స్నేహప్రియ, డాక్టర్ నల్లూరి దీప్తి, డాక్టర్ లంకా దివ్యభారతి, సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసింసైదా పాల్గొన్నారు.

గ్రంథాలయం సందర్శన

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్‌పురం శాఖా గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బొమ్మల కోటేశ్వరి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా 2017-2022 సంవత్సరాల వార్షిక తనిఖీలో భాగంగా పులు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

మండల పరిధిలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నారుట్ల గూడెంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ యగ్నిక్, సాయి ప్రశాంతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిసరాల పరిశు భ్రత,సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. దగ్గు, జలుబు, జ్వరంతో బాధపడుతున్న ప్రజలకు రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. గర్భిణులు రక్త పరీక్షలు నిర్వహించి ఐరన్ ఫోలిక్ యాసిడ్, మల్టీవిటమిన్, క్యాల్షియం మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నాగార్జున నాయక్,శ్రీనివాసులు,నాగలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజావేదికకు సహకరించాలి

ప్రజాశక్తి-టంగుటూరు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన ప్రజా వేదికకు ప్రజలు సహకరించాలని ఉపాధి హామీ పథకం జిల్లా విజిలెన్స్ అధికారి పి.వెంకటస్వామి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 2021- 22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి పనులపై 14వ విడత సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామపంచాయతీలలో సామాజిక తనిఖీ బందం అధికారులు తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సామాజిక తనిఖీ ప్రక్రియ పూర్తయిన తర్వాత గ్రామాలలో ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రజా వేదికను నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో గ్రామ సభలు నిర్వహించడం లేదన్నారు. ఉపాధి హామీ పథకంలో గ్రామీణ ప్రాంతాల ప్రజల పేదరిక నిర్మూలన కోసం ఏర్పాటు చేసే ప్రజావేదికలో కూలీలందరికీ న్యాయం జరగడంతో పాటు పథకంలో జరిగే అవకతవకలను సైతం ప్రజలు బహిర్గతం చేసేందుకు ఇదొక మంచి అవకాశంగా ప్రజావేదిక నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి పథకం హామీ సామాజిక తనిఖీ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి పథకం సిబ్బంది పాల్గొన్నారు.

కళ్ల అద్దాలు అందజేత

ప్రజాశక్తి- జరుగుమల్లి

జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన రావూరి వినీల మెమోరియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 10 మంది విద్యార్థులకు మంగళవారం ఉచితంగా కళ్ళ జోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావు, ఎల్.శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రూ.75 వేల చెక్కు అందజేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలం వెంకటాద్రిపాలెం పంచాయతీ పరిధిలోని అంకమ్మగూడెంనకు చెందిన దంసాని బసవయ్య అనే వ్యక్తి పెద్దమ్మ బెస్ క్యాంప్ నందు ప్రొటెక్షన్ వాచర్‌గా పనిచేస్తున్నాడు. రోజువారీ విధులలో భాగంగాగత నెల 13న దద్దనాల సమీపంలో గస్తీ తిరుగుచుండగా పిల్లలతో ఉన్న ఎలుగుబంటి ఆయనపై దాడి చేసింది. దీంతో బసవయ్యను యర్రగొండపాలెం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ విషయంపై మార్కాపురం డివిజనల్ అటవీశాఖ అధికారి విఘ్నేష్ అప్పావ్ దర్యాప్తు జరిపించి పరిహారాన్ని మంజురు చేశారు. రూ.75వేల చెక్కునుగంజివారిపల్లి అటవీ క్షేత్రాధికారి సుబ్బారావు బాధితుడికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంజివారిపల్లి పంచాయతీ సర్పంచి దుగ్గెంపుడి సుబ్బారెడ్డి , గంజివారిపల్లి సెక్షన్ అధికారి పల్లపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

సైన్సు ప్రాజెక్టును ప్రదర్శిస్తున్న తర్లుపాడు విద్యార్థినులు

శింగరాయకొండలో సైన్సు ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎస్ఐ

ప్రజాశక్తి - జరుగుమల్లి

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని పచ్చవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థి కె. మురళీ కృష్ణ భూకంపాలను ముందుగా గుర్తించే అలారం ప్రాజెక్టు ప్రదర్శించి మొదటి బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు టి.పద్మావతి, పాఠశాల ఇన్‌ఛార్జి ఉపాధ్యాయులు వై.శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయుడు ఎన్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు ఎస్. శ్రీ ఫణి కుమారి, ఉపాధ్యాయలు పాల్గొన్నారు. **సిఎస్‌పురం :** కదిరి బాబూరావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సివి. రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులఅర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డిబెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ కదిరి పార్థసారథి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కనిగిరి :** కనిగిరి పట్టణంలోని ఐకిడ్స్ పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర ఎస్‌కె. రజియా, ప్రిన్సిపల్ షేక్ షరీఫ్ ఆద్వర్యంలో సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ,వేషధారణలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయురాలు మేఘన,జవాన్, శిరీష,అశోక్, ఎఇ హబీబ్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు . **తర్లుపాడు :** మండలపరిధిలోని కలుజువ్వలపాడులోని జవహర్ నవోదయ విద్యాలయ- 2లో సైన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 40 సైన్స్ ప్రాజెక్ట్‌లు ప్రదర్శించారు. సైన్సు ఎగ్జిబిషన్‌ను నవోదయ విద్యాలయ సమితి విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్ ప్రభాకరరెడ్డి ప్రారంభించారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి, జాతీయ అవార్డు గ్రహీత, రావిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జగన్నాథ్, విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** స్థానిక రెయిన్‌బో ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల కరస్పాండెంట్ దొంతా కిశోర్ గౌడ్ అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సైన్సు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్, ఎంపిడిఓ ఎం రంగ సబ్బరాయుడు, పాఠశాల ప్రిన్సిపల్ దొంతా నిఖిల కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు **పెద్దారవీడు :** స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ పి.శ్రీనివాసులు, సివి.రామన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ క్విజ్ మరియు సెమినార్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వినూత్న వైవిధ్య ఆవిష్కరణలను ఎంఇఒ పరిశీలించారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు చందలూరి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శంషాద్, శ్రీనివాసులు ,శ్రీనివాసులు, హిమశైలజ, కవిత, పద్మావతి, అరుణకుమారి పాల్గొన్నారు. **కొత్తపట్నం :** మండల పరిధిలోని శ్రీవాణి విద్యానికేతన్‌లో జాతీయ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎంఇఒ అజయ్ బాబు సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చాపల కోటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు పిన్ని కోటేశ్వరరావు, పనిందర్ వెంకట్రావు, పోలయ్య పాల్గొన్నారు **నాగులుప్పలపాడు :** స్థానిక ఆక్రిడ్జ్ హైస్కూల్‌లో కర్పస్టాండెంట్ బాలకష్ణ ఆధ్వర్యంలో సైన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్సు ప్రాజెక్టులను ఎస్ఐ హరిబాబు, ఎంఇఒ మహబూబ్ సుభానీ సందర్శించారు. ఈకార్యక్రమంలో ప్రదానోపాధ్యాయరాలు శిరీషా, నాగేశ్వరావు, సిబ్బంది పాల్గొన్నారు **మద్దిపాడు :** స్థానిక నారాయణ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా సైను ప్రదర్శన నిర్వహించారు. ఎంఇఒ ఆంజనేయులు సైన్సు ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధినేత బెజవాడ సురేష్ బాబు, సైన్స్ ఉపాధ్యాయురాలు మాలతి, దాసు, సిఆర్ పి వినయ్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. **పొదిలి :** స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జెవివి ఆధ్వర్యంలో సైన్సు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుధాకర్, జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి గురుస్వామి జెవివి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెవివి పొదిలి డివిజన్ గౌరవాధ్యక్షుడు కల్లం సుబ్బారెడ్డి, గౌరవాధ్యక్షుడు కె. యలమందారెడ్డి, ప్రధాన కార్యదర్శి బి దేవప్రసాద్ పాల్గొన్నారు. స్థానిక సంస్కృతి విద్యాలయంలో సైన్సు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల ఎస్ఐ దీపిక, స్కూల్ చైర్ పర్సన్ డాక్టర్ కె. భాగ్యలక్ష్మి, స్కూల్ డైరెక్టర్స్ కె ప్రజ్వల దుర్గ ప్రసాద్, ప్రిన్సిపల్ ప్రశాంతి,సైన్స్ ఉపాధ్యాయులు వెంకట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **దర్శి :** మండల పరిధిలోని వివిధ పాఠశాలలో సైన్సు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దర్శి మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ హసీనాభాను ఆధ్వర్యంలో విద్యార్థులు సైన్సు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్సు ప్రాజెక్టులు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కంభం రూరల్ :** మండల పరిధిలోని జంగంగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన రంగవల్లులు, రకరకాల చిత్ర ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులకు ప్రాజెక్ట్ తయారీ, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానో పాధ్యాయుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత టి. జగనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కె. శర్వాణి , సిఆర్‌పి రవీంద్ర నాయక్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక శ్రీ గౌతమి విద్యా సంస్థలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీగౌతమి విద్యా సంస్థల కరస్పాండెంట్ చేగిరెడ్డి రామ్ భూపాల్ రెడ్డి, చైర్‌పర్సన్ శ్వేత, పాఠశాల, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. **శింగరాయకొండ :** స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ఆలోచనాత్మకంగా చూపరులను ఆకర్షించాయి. సైన్సు ప్రదర్శనను ఎస్ ఐ ఫిరోజ్ ఫాతిమా ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించి వివరాలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల జువాలజీ లెక్చరర్ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్, పాఠశాల అకాడమిక్ డీన్ శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయుడు చామల లింగారెడ్డి, కెమిస్ట్రీ ఉపాధ్యాయుడు బుజ్జి బాబు, ఎఒ మధు, ప్రైమరీ ఇన్‌ఛార్జి అమరవేణి, ప్రీప్రైమరి ఇన్‌ఛార్జి సంసాద్ పాల్గొన్నారు.

భాష్యం హైస్కూల్‌లో..

మూలగుంటపాడులోని భాష్యం హైస్కూల్‌లో సైన్స్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జయ కష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో శింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉజ్వల పాల్గొన్నారు. పాకల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు కె. శివాజీ ఆధ్వర్యంలో సైన్స్ డే నిర్వహించారు.

బాలకోటిరెడ్డి మృతి తీరని లోటు

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

వెలిగండ్ల : మండల పరిధిలోని రామలింగాపురం గ్రామానికి చెందిన బుర్రా బాలకోటిరెడ్డి మృతి టిడిపికి తీరని లోటని టిడిపి కనిగిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. బాలకోటిరెడ్డి మృతదేహాన్ని డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మంగళవారం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాలకోటిరెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బాలకోటిరెడ్డి మృతదేహాన్ని నివాళులర్పించిన వారిలో నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, తెలుగు రైతు మండల అధ్యక్షుడు మీనిగ కాశయ్య, టిడిపి నాయకులు మోటాటి సుబ్బారెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి గజ్జల లక్ష్మణరెడ్డి, గజ్జల భాస్కర్‌రెడ్డి, రమణారెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు వెంకటయ్య, దేవ, నాగభూపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న అన్నపూర్ణ

చిన్నారులకు పౌష్టికాహారం అందజేయాలి

కొండపి : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికా హారం అందజేయాలని మండల ప్రత్యేక అధికారి అన్నపూర్ణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్‌పై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ చిన్నారుల సంఖ్యను బట్టి సరుకులు తెచ్చుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో రిజిష్టర్లు సక్రమంగా ఉండేలా సూపర్‌వైజర్లు, సిడిపిఒ పర్యవేక్షణ చేయాలన్నారు. మహిళా పోలీసులు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ మాధవీలత, ఎంపిడిఒబ్రహ్మయ్య, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

సైన్స్ ఫేర్‌లో సత్తాచాటిన బాపట్ల జిల్లా

ప్రజాశక్తి-బాపట్ల

రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఆరోగ్యం పరిశుభ్రత విభాగంలో బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం మేదరమెట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని కె పూజితశ్రీ రూపొందించిన సేఫ్ క్లోత్ అనే ప్రదర్శనకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 27,28 తేదీల్లో విజయవాడ లయోలా కళాశాల ఆవరణలో నిర్వహించిన విద్య, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. 26 జిల్లాల నుంచి 260 ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. రాష్ట్రస్థాయిలో బాపట్ల జిల్లా ఆరోగ్యం, పరిశుభ్రత విభాగంలో ప్రథమ బహుమతి సాధించడం జిల్లాకు గర్వకారణమని జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు అన్నారు. బహుమతి ప్రదానోత్సవంలో విజయవాడ మేయర్ రజనీ భాగ్యలక్ష్మి, జాయింట్ కలెక్టర్ నూపర్ అజయ్, ఎన్‌సిఈఆర్‌టీ డైరెక్టర్ బి ప్రతాప్‌రెడ్డి, కాకినాడ ఆర్‌జెడి నాగమణి, ఎన్టీఆర్ జిల్లా డీఈఓ రేణుక, కృష్ణా జిల్లా డిఇఒ తాహెరా సుల్తానా సమక్షంలో ఈ బహుమతి పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని పూజితశ్రీ, గైడు ఉపాధ్యాయులు పోతురాజును డీఈఓ రామారావు ప్రత్యేకంగా అభినందించారు. పర్చూరు ఉప విద్యాశాఖ అధికారి అత్తోట కిరణ్ కుమార్, బాపట్ల జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ పూజితశ్రీని అభినందించారు.

చీరాల: సమాజానికి ఉపయోగపడే విధంగా సాంకేతికత ఉండాలని, అప్పుడే దానికి సార్థకత అని చీరాల ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. పోస్టర్ ప్రజెంటేషన్, పేపర్ ప్రజెంటేషన్, ప్రాజెక్టు ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి అవసరమైన నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని చూపాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఒడిలు డాక్టర్ షేక్ బషీర, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రీనివాసరావు, ప్రకాష్‌రాజ్, విద్యార్థులు, ఆచార్యులు,

బహుమతి అందుకుంటున్న జిల్లా విద్యార్థిని పూజితశ్రీ

సహాయ ఆచార్యులు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఇంకొల్లు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదర్శ హైస్కూలు, ఎంఆర్ఆర్ హైస్కూలులో విద్యార్థులు వివిధ రకాల సైన్స్ పరికరాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. మండలంలోని పూసపాడు ఎస్‌కెవి హైస్కూలులో సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. దుద్దుకూరు ఆచార్య రంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

వేటపాలెం: వేటపాలెం సాయి స్కూల్‌లో మంగళవారం విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన కరస్పాండెంట్ షేక్ అక్బర్ సర్దార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సైన్స్‌డే సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పలు అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారు. పర్యావరణం ప్రాముఖ్యత, పంటలు పండించే పద్ధతులు, సౌరశక్తి పని విధానం తదితర అంశాలపై తోటి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం మల్లేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేదరమెట్ల: రాష్ట్రస్థాయిలో ఆరోగ్యం, మరియు పరిశుభ్రత విభాగంలో మేదరమెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి పొందింది. జిల్లా పరిషత్ హై స్కూల్‌కు చెందిన కె పూజితశ్రీకి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ నెల 27, 28 తేదీలలో విజయవాడలోని లయోలా కాలేజీ ఆవరణలో ప్రదర్శనలలో రాష్ట్రస్థాయిలో సత్తా చాటి ప్రథమ బహుమతి పొందటం జిల్లాకు, మండలానికి, మేదరమెట్లకు గర్వకారణమని జిల్లా విద్యాధికారి పివిజె రామారావు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినికి గైడ్‌గా ఉన్న ఉపాధ్యాయులు కె పోతురాజును డీఈవో రామారావు ప్రత్యేకంగా అభినందించారు. మరియు

వేటపాలెంలో చిన్నారుల ప్రదర్శనలు

పర్చూరు ఉపవిద్యాధికారి ఏ కిరణ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి మాహ్మద్ సాదిక్ పోతురాజును అభినందించారు.

పంగులూరు: పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ పరికరాలను ప్రదర్శించి, సైన్స్ ప్రయోగాలను చేశారు. ఈ ప్రదర్శనలో బోరుబావిలో పడిన పిల్లలను ఎలా కాపాడాలో చేసిన ప్రయోగం అందర్నీ ఆకట్టుకుంది. పోటీల్లో గెలుపొందిన, ఉత్తమ ప్రదర్శన సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు కొప్పోలు రమాదేవి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయురాలు సిహెచ్ వసుంధర దేవి, శ్రీగిరి శ్రీనివాసరావు, ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాపట్ల: భౌతిక శాస్త్ర పరిశోధకులు నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్.. రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల స్థాయిలో బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో విద్యాశాఖ నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో బాపట్ల మండలం జిల్లెల్లమూడి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థి గండికోట పల్లవి ప్రథమ బహుమతికి ఎంపికయ్యారు. విద్యార్థికి మండల విద్యాశాఖ అధికారి ఎం నిరంజన్ ప్రశంస పత్రాన్ని ప్రధానం చేశారు. జిల్లెలమూడి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయిని మైనేని శ్రీలక్ష్మిని, సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విజేతగా నిలిచిన అమ్మాయి గండికోట పల్లవిని ఎంఈఓ నిరంజన్, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం రాజశ్రీ, ఉపాధ్యాయులు సిహెచ్ పద్మజ, నాగవర్ధన్, తిరుమలరావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-చీరాల

వాడివేడిగా జరిగే మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం కౌన్సిలర్ల మధ్య ఎలాంటి వాదనలకు తావు లేకుండా ముగిసింది. కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టిన అజెండాలో పొందుపరిచిన పన్నెండు అంశాలలో మొదటి అంశం మినహా అన్నీ కౌన్సిల్ ఆమోదం పొందాయి. అయితే స్థానిక ఐటీసీ కంపెనీ తమకు మూడు లక్షల లీటర్ల మంచినీరు అవసరమని, అందుకయ్యే ఖర్చును తాము భరిస్తామనే విషయాన్ని అజెండాలో పొందుపరిచారు. ఈ అంశంపై కౌన్సిల్లర్లు పాపిశెట్టి సురేష్ బాబు, గుంటూరు ప్రభాకరరావు, బత్తుల అనిల్ కుమార్, కీర్తి వెంకట్రావు, మించాల సాంబశివరావు మాట్లాడుతూ రానున్నది ఎండాకాలం కాబట్టి తాగునీటికి పురప్రజలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రపంచంలో ఐటిసికి పేరు ప్రఖ్యాతులు ఉన్నప్పటికీ వారిచ్చే రుసుముతో మునిసిపాలిటీకి ఆదాయం వచ్చినప్పటికీ నిబంధనలతో కూడిన సదుపాయం కల్పించాలని కోరారు. గతంలో ఎంజీసీ మార్కెట్ వెనుక ఉన్న భవనాన్ని రెడ్ క్రాస్‌కి ఇస్తే ఆ భూమి తమది అంటూ కోర్టుకు వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. ఐటీసీకి నీరు అందించే వ్యవహారంలో పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మిగిలిన అంశాలను కౌన్సిలర్లు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు బొనిగల జైసన్ బాబు, శిఖాకొల్లి రామసుబ్బులు, కౌన్సిలర్లు, కమిషనర్ ఐసయ్య, పట్టణ ప్రణాళిక అధికారి రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

బీఈసీలో గూగుల్ ఎల్‌ఫోర్‌జి శిక్షణ

ప్రజాశక్తి-బాపట్ల: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగంలో విద్యార్థులు ఫ్యాకల్టీలకు గూగుల్ క్లౌడ్ డిజిటల్ లీడర్ సర్టిఫికేషన్ కోర్సులో ఎల్ 4జి గూగుల్ డెవలప్ కంపెనీ నిర్వహించిన శిక్షణలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నగదు బహుమతిని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు అందజేశారు. మంగళవారం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు, ఫ్యాకల్టీలకు రూ.2 లక్షల 183 విలువైన కూపన్లను అందజేశారు. డాక్టర్ డి కిషోర్ బాబు, కే అరుణ్ బాబు, గూగుల్ డెవలపర్స్ కంపెనీ సహకారంతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ బహుమతులు అందజేసింది. కార్యక్రమంలో ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నజీర్, పి పార్థసారథి, చక్రధర్, ఎన్ సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-కర్లపాలెం

మనుషుల అందాన్ని రెట్టింపు చేసే విధంగా దుస్తులు కుట్టేది ఒక దర్జీ అని కర్లపాలెం మండల దర్జీ కమిటీ సభ్యులు షేక్ నాన్నా అన్నారు. మంగళవారం కర్లపాలెం గ్రామ కచేరి వద్ద టైలర్స్ భవనంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్ హావే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం వ్యాప్తంగా ఫిబ్రవరి 28వ తేదీన ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. మనిషి తన సొంత కాళ్లపై నిలబడి కుటుంబాన్ని పోషించుకోవడానికి ఆసరాగా దర్జీ వృత్తి వున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుజ్జి, గుండు బాబు, షేక్ సర్దార్, సీనియర్ టైలర్స్ కనగాల బాబు, పఠాన్ సుభాని, మహబూబ్ అలీ, రఫీ, అబ్దుల్లా బేగ్, షేక్ గఫూర్, ఎంపీటీసీ షేక్ ఆసిఫ్ అలీ, మాజీ ఎంపీటీసీ షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

విలియమ్స్ హావే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న దర్జీలు

చిరు వ్యాపారులకు రోటరీ చేయూత

ప్రజాశక్తి-బాపట్ల: రోటరీ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలతో పాటు నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమవంతు చేయూతనిస్తుందని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు మోరిశెట్టి సుధీర్ కుమార్ అన్నారు. మంగళవారం రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డక్కన్ సహకారంతో తోపుడు బళ్లు అందజేసినట్లు సుధీర్ కుమార్ తెలిపారు. బాపట్లకు చెందిన ఇనకొల్లు వెంకటేశ్వర్లు (ఇస్త్రీ బండి), దేవిరెడ్డి మార్కండేయులు (అరటిపళ్ల వ్యాపారం), పీతా ఆంజనేయులు (చేపలు వ్యాపారం)నకు తోపుడు బళ్లను అందజేశారు. కోళ్లపూడి ఉపేంద్రగుప్తా, ఏలూరి హరిబాబు, బూర్లె రామసుబ్బారావు, జిట్టా శ్రీనివాసరావు, కొల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు తోపుడుబళ్లు అందిస్తున్న రోటరీ సభ్యులు

మాట్లాడుతున్న జివి కొండారెడ్డి

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి కొండారెడ్డి

ప్రజాశక్తి- కొత్తపట్నం

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి కొండారెడ్డి తెలిపారు. ఎస్ స్వామిరెడ్డి అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ జాబ్ క్యాలెండరు ఏమైందని ప్రశ్నించారు. డిఎస్‌సి ప్రకటించక, పరిశ్రమలు స్థాపించక నిరుద్యోగులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడినట్లు తెలిపారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పి. బాబురెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రవీణ్ అంకయ్య, శ్రీను, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

ప్రజాశక్తి-అద్దంకి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాకానిపాలెం, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల అద్దంకి, ఈ పాఠశాలల్లోని కంటి సమస్య ఉన్న విద్యార్థులకు మొత్తం 29 మందికి కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగినది. కార్యక్రమం పరిమళ ఫౌండేషన్ అధ్యక్షులు బివి కృష్ణారెడ్డి సౌజన్యంతో నిర్వహించారు. మండలంలోని 12 స్కూల్లో ప్రభుత్వ ఆప్తమాలజీ అధికారి ఉమా కంటి పరీక్షలు జరిపి, కళ్లజోళ్లు అవసరమని గుర్తించిన మొత్తం 350 మంది విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ పూర్తి చేసినట్లు రోటరీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ, కార్యదర్శి చిన్ని మురళీకృష్ణ, కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు, బివి కృష్ణారెడ్డి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది, రోటరీ సభ్యులు జ్యోతి చంద్రమౌళి, మహమ్మద్ రఫీ, చప్పిడి వీరయ్య, కొల్లిపర నాగయ్య, ఊటుకూరు రామకోటేశ్వరరావు, కూకట్ల సుబ్బారావు, నాగమల్లేశ్వరరావు, బంగారుబాబు పాల్గొన్నారు.

వికలాంగులకు బస్ పాసులు పంపిణీ

ప్రజాశక్తి-చెరుకుపల్లి: చెరుకుపల్లి మండల పరిధిలోని వికలాంగులకు గురువారం ఉచిత బస్సు పాసుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కొమ్మూరి రాధాకృష్ణమూర్తి మంగళవారం తెలిపారు. చెరుకుపల్లి సంతబజార్ చివరన ఉన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో తమ ధృవీకరణ పత్రాలు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని ఆయన కోరారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుం దని తెలిపారు. గతంలో బస్ పాస్‌లు తీసుకున్న వారు మరలా రెన్యువల్ చేయించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వికలాంగుల కార్యదర్శి మంచాల స్టాలిన్ పాల్గొన్నారు.

దగ్గుబాడులో నేత్రదానం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్: దగ్గుబాడులో నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన పోకూరి నరసింహారావు (62) మృతి చెందగా కుటుంబ సభ్యులు నేత్రాలను దానం చేశారు. ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటీకి సమాచారం అందించగా కమిటీ వారు గుంటూరు శంకర కంటి వైద్యశాలకు తెలిపారు. శంకర కంటి వైద్యులు దగ్గుబాడు వచ్చి నరసింహారావు కార్నియాలను సేకరించారు. కుటుంబ సభ్యులు కుమారి, కిషోర్, రాధిక, విజయకుమార్‌లను రోటరీ అవయవదాన కమిటీ సభ్యులు జెట్టి వెంకటేశ్వర్లు, సోమేపల్లి రామ్మోహన్‌రావు, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు భవనం అంజిరెడ్డి, కరి కమలేశ్వరరావు అభినందించారు. ఇది 491 నేత్రదానంగా నమోదైందని క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

ఆర్టీసీ ఆస్తులు లీజుకివ్వటం దుర్మార్గం

- సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు
- ఒంగోలు డిపో వద్ద ఎస్‌డబ్ల్యుఎఫ్ ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా సంస్థ ఆస్తులను ప్రైవేట్ వారికి లీజుకి ఇవ్వటం దుర్మార్గమని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా సంస్థ ప్రకాశం జిల్లా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆర్టీసీ ఆస్తులను ప్రైవేటు వారికి లీజుకు ఇవ్వటాన్ని వ్యతిరేకిస్తూ ఒంగోలు డిపో వద్ద మంగళవారం ధర్నా జరిగింది. ధర్నాలో పిటిడి ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ స్థలాలను ఒక ప్రణాళిక ప్రకారంగా ప్రైవేటు వారికి అధికార పార్టీకి అప్పగిస్తున్నారన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం ఈ దుర్మార్గ చర్యల్ని విడనాడాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ ఉద్యోగులను మోసం చేయటమే కాకుండా ఆస్తులు అమ్మకానికి ఆటంకం లేకుండా చేసుకోవటం దుర్మార్గ

ధర్నా చేస్తున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

చర్యని తెలిపారు. ఆర్టీసీలోని కార్మిక సంఘాలు తమ సంస్థని కాపాడుకోవడానికి ముందుకు రావాలని వీరికి సిఐటియు సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తుందన్నారు. ధర్నాకి పిటిడి ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.వి.రావు అధ్యక్షత వహించారు. ధర్నాలో ఒంగోలు, పొదిలి, కనిగిరి డిపోల కార్మికులు ఎస్‌కె మీరావలి, యు.వెంకటేశ్వర్లు, హరిబాబు, కె.సుబ్బారావు, ఏ.సుబ్బారావు, పీరావలి, పి.వెంకటేశ్వర్లు, డికె రావు, పి.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఓటు వినియోగించుకునేలా అవగాహన కల్పించండి

రాజకీయ పార్టీలకు కలెక్టర్ దినేష్‌కుమార్ సూచన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పోలైన ప్రతి ఓటూ చెల్లే విధంగా ఓటును వినియోగించుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించడం కీలకమని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. ఈ దిశగా తమ వంతు పాత్ర పోషించాలని రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు సూచించారు. ఈ విషయంపై మంగళవారం రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రకాశం భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు ఓటును సమర్థంగా వినియోగించుకునేలా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ దిశగా ఓటర్లలో అవగాహన కల్పించడంలో రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు కూడా సహకరించాలని ఆయన

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

కోరారు. చెల్లని ఓట్లు (ఇన్ వ్యాలిడ్) రాకుండా వేసే ప్రతి ఓటు కౌంటింగుకు అర్హత పొందేలా ఉండడమే అంతిమ లక్ష్యమన్నారు. ఓటు ఎలా వేయాలి, వేశక బ్యాలెట్ పేపరును ఏవిధంగా మడత పెట్టాలి, ఏమి చేయాలి - ఏమి చేయకూడదు.. అనే అంశాలతో కూడిన పత్రాలను కూడా పోలింగ్ కేంద్రాల వద్ద గోడకు అతికిస్తామన్నారు. పోలింగ్ కేంద్రం చిరునామాతో కూడిన ఓటర్ స్లిప్పులను ప్రతి ఓటరుకు పంపిణీ చేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన పలు సందేహాలను ఈ సందర్భంగా కలెక్టర్ నివృత్తి చేశారు. జేసీ ఎం.అభిషిక్త్ కిషోర్, ఎఎస్‌పి నాగేశ్వరరావు, డిఆర్‌ఓ బి.చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజలు, ఉద్యోగుల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ప్రజా గొంతుకగా పనిచేసే పిడిఎఫ్ అభ్యర్థులను జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ.నాగయ్య, ఎం.శ్రీను కోరారు. మంగళవారం యర్రగొండపాలెం పట్టణంలోని ఇందిరా నగర్‌లో ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బాబురెడ్డిలను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య, శ్రీనివాసరావు, నాగేంద్రబాబు, బాబుల నాయక్, భాస్కర్, రవి కుమార్, వెంకటేశ్వర్లు నాయక్, బాలు నాయక్ పాల్గొన్నారు.

పలకల పారిశ్రామికవాడ అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ మాత్రమే ఏకైక ఉపాధిగా ఉందని, దాని అభివృద్ధి కోసం కృషి చేయాలని ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డికి మార్కాపురం డిజైన్ స్లేట్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు అమరావతిలో మెట్టు గోవిందరెడ్డిని కలిసి పలకల పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

శాస్త్ర, సాంకేతిక రంగాల

ప్రగతి ప్రజలందరికీ అందాలి

జనవిజ్ఞానవేదిక జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.వి.పుల్లారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సాధించిన ఫలితాలు కొంతమంది గుత్తాధిపతుల చేతుల్లో బంది అయ్యి ఉన్నాయని, అవి సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చినప్పుడే సాఫల్యత పుంటుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు ఏవి.పుల్లారావు తెలిపారు. జెవివి 36వ వార్షికోత్సవం సందర్భంగా ఒంగోలులోని జిల్లా కార్యాలయం ఎల్‌బిజి భవన్‌లో జె.వి.వి సీనియర్

జెవివి పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

నాయకులు రావి పాటి వెంకట్రావు జెవివి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏవి.పుల్లారావు మాట్లాడుతూ సైన్స్ సాధించిన ప్రగతి ఫలాలు ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చినపుడే సమాజం సుస్థిర అభివృద్ధి సాధిస్తుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక 1988 ఫిబ్రవరి 28న శాస్త్రీయ సమాజ నిర్మాణం లక్ష్యంగా ఏర్పడిందన్నారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాశ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూఢనమ్మకాల నిరోధానికి ప్రత్యేక చట్టాలు చేయకపోవడం గర్హనీయమన్నారు. జెవివి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ఆర్. వెంకట్రావు, నాయకులు షేక్ అబ్దుల్ మాలిక్, నాగేశ్వరరావు, ఎన్‌టి వెంకటేశ్ పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గద్దలగుంటలోని ఓరియంటల్ హైస్కూల్‌లో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి ఓరియంటల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్.పద్మావతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు మాట్లాడుతూ సివి రామన్ యొక్క జీవిత చరిత్రను ఆయన చేసిన "రామన్ ఎఫెక్ట్ "గురించి తెలియజేశారు. శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాథం మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని, మూఢనమ్మకాలను విడనాడి కొత్త ప్రయోగాలను చేయాలని కోరారు. ధర్మకర్తల మండలి సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ

విద్యార్థులతో డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు

విద్యార్థులు నోబెల్ బహుమతి గ్రహీత భారతరత్న సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఓగిరాల రాధాకృష్ణమూర్తి, కాటా నాగేశ్వరరావు, ఆరిగ శ్రీనివాసరావు, తోట చింటు, పాఠశాల ఉపాధ్యాయులు చలపతిరావు, సోమినేని సురేష్, జి.ఆనంద్, ఎన్ శ్రీకాంత్, కె.సత్యనారాయణ, ధనలక్ష్మి, దుర్గ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైన్స్ డే లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

కుక్కల దాడులతో ప్రజల్లో భయాందోళన

మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో ఇటీవల కాలంలో కుక్కలు అధికమయ్యాయని, ప్రజలపై దాడులు చేస్తున్నాయని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ వాపోయారు. ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ కూడా

మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న సభ్యులు

ఏకీభవించారు. మంగళవారం సాయంత్రం స్థానిక శ్రీపొట్టి శ్రీరాములు మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన మున్సిపల్ అత్యవసర సమావేశానికి చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ రాత్రివేళ ద్విచక్రవాహనాలపై వెళ్లే వారిని వెంటపడుతున్నాయన్నారు. నానాటికీ కుక్కలు పెరిగిపోతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. కుక్కల ఉత్పత్తి తగ్గేలా శస్త్రచికిత్సలు చేపట్టాలన్నారు. దీనిపై కమిషనర్ బిఎస్ గిరికుమార్ సమాధానం ఇచ్చారు. కుక్కలు దాడి చేసినా హాని కలగకుండా వ్యాక్సినేషన్ కుక్కలకు ఇప్పిస్తామని చెప్పగా... వ్యాక్సినేషన్ కాదు... కుక్కల ఉత్పత్తి తగ్గేలా ఆపరేషన్లు అవసరమన్నారు. అంతే కాదు... కుక్కల పట్టివేత చర్యలు తీసుకోవాలని కోరారు. ఎబిఎం కాంపౌండ్ ఆస్తులపై ఓ వ్యక్తి వాట్సప్‌లో చేస్తున్న ప్రచారం ఎంతవరకు నిజమని వైస్ చైర్మన్ ఇస్మాయిల్ ప్రశ్నించారు. కమిషనర్ గిరికుమార్ దీనిపై స్పందిస్తూ హైకోర్టు నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు లేవన్నారు. టిడిపికి చెందిన 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య, 35వ వార్డు కౌన్సిలర్ యేర్వ వెంకటనారాయణరెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, వైసిపికి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ దొడ్డా భాగ్యలక్ష్మి తమ వార్డుల్లో సమస్యలను వివరించారు. సమావేశంలో డిఇ షేక్ సుభానీ, మేనేజర్ ఎస్.శ్రీనివాసన్, ఎఇ పి.ఆదినారాయణ, ఆర్ఒ బి.రంగారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్‌రసూల్, సిబ్బంది జంషీర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సూరా పాపిరెడ్డి ఆశయసాధనకు పాటుపడాలి

సిపిఎం నాయకుల నివాళి

ప్రజాశక్తి-కనిగిరి

కామ్రేడ్ సూరా పాపిరెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సిపిఎం కనిగిరి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి పిసి కేశవరావు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవనంలో కామ్రేడ్ సూరాపాపిరెడ్డి వర్ధంతి సభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులర్పించారు. పిసి కేశవరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వామపక్ష భావజాలం వైపు సూరా పాపిరెడ్డి మొగ్గు చూపారని, ఎన్నో రైతాంగ పోరాటాలు చేశారని, శాసనసభ్యునిగా ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించి వారి మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన చూపిన ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు

పాపిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

జి.శ్రీనివాసులు, ఏడుకొండలు, నరేంద్ర, రవి, యు.పిచ్చయ్య, నాగయ్య, ప్రసన్న, ఆదిలక్ష్మి, మల్లేశ్వరి, రత్నమ్మ, శ్రీను పాల్గొన్నారు.

పామూరు: కనిగిరి మాజీ శాసనసభ్యులు సూరా పాపిరెడ్డి ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి పాపిరెడ్డిపల్లి మీరావలి అన్నారు. మంగళవారం సూరా పాపిరెడ్డి వర్ధంతి వప్పు యంకోబురావు మీటింగు హాలులో జరిగింది. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి మాట్లాడారు. ముందుగా సూరా పాపిరెడ్డి చిత్రపటానికి సీనియర్ నాయకులు ఎం.విఠల్‌రావు పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో షేక్ గౌస్‌బాషా, అల్లాబక్షు, మిలటరీ ఖాశిం సాహెబ్, పిచ్చిరెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు, బత్తుల నాగేశ్వరరావు, వీరనారాయణ, శంకర్, మహదేవయ్య, రబ్బానీ, టైలరు శ్రీనివాసులు, మేస్త్రీ శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.